**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 02-08-2025 | సంపుటి : 11 | సంచిక : 180 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

**రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టాం**
**త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు**
**2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి**
**దేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే**
**గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం చంద్రబాబు**



కడప,ఆగస్ట్1: హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు- విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు- చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు- గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంత్రి సవిత, ఎ÷-మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్

**ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ఆమోదం**



కడప,ఆగస్ట్1: చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. శుక్రవారం ఆగస్టు1 నుంచే ఉచిత విద్యుత్ అమలుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం ఇచ్చారు. మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే, 50 వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు దృష్టికిమంత్రి సవిత తీసుకెళ్లారు. జాతీయ చేనేత దినోత్సవానికి వారం ముందుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. కడప జిల్లాలోని జమ్మలమడుగులో శుక్రవారం సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా చేనేతల ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని రైతు కూలీ పెన్షన్లను కూటమి ప్రభుత్వం తిరిగి మంజూరు చేసింది. ఈ సందర్భంగా కృష్ణయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు రాజధాని రైతులు పాలాభిషేకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని రైతు కూలీ పెన్షన్లను నిలిపివేసింది. రాజధాని ప్రాంత రైతు కూలీలకు పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు కూలీలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను యథావిధిగా కొనసాగిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు చంద్రబాబు కట్టుబడి పెన్షన్లను మంజూరు చేయటం పట్ల రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# పతనమైన ఆర్థిక వ్యవస్థలంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందనిదే

న్యూఢిల్లీ: భారత్‌పై 25 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో పాటు రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఆచితూచి స్పందించింది. ఆ రెండు దేశాలు పతనమైన ఆర్థిక వ్యవస్థలంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై చెప్పడానికి ఏమీ లేదని భారత్ పేర్కొంది. ముఖ్యమైన ఎజెండాపైనే తమ రెండు దేశాలు దృష్టి సారించాయని, అదేవిధంగా రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ శుక్రవారంనాడిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, భారత్-అమెరికా దేశాల భాగస్వామ్యం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొందని, ఇందుకు అనుగుణంగానే ముఖ్యమైన ఎజెండాపైనే తాము దృష్టి సారించామని చెప్పారు. ఈ భాగస్వామ్యం కొనసాగుతుందని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. రక్షణ సంబంధాలలో అమెరికాతో భారత్ బలమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉందన్నారు. గత కొన్నేళ్లుగా ఇవి మరింత బలపడ్డాయని చెప్పారు.ఏ రెండు దేశాల మధ్య సంబంధాలు మూడో దేశం కోణంలో చూడకూడదని, వివిధ దేశాలతో మన సంబంధాలు వేటికవే సొంత అర్హతలు కలిగి ఉన్నాయని జైశ్వాల్ అన్నారు. భారత్-రష్యా సంబంధాలపై మాట్లాడుతూ, రెండు దేశాల మధ్య నిలకడైన సంబంధాలు ఉన్నాయని, కాలపరీక్షకు నిలిచిన భాగస్వామ్యం తమదని చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయని, దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంతో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఎంపిక చేసుకుని భారత్ ముందుకు వెళ్తుంటుందని చెప్పారు.



# కానిస్టేబుల్ ఫలితాల్లో అర్హత సాధించిన వారికి అభినందనలు.: హోంమంత్రి అనిత

మంగళగిరి(విజయసారథి):రాష్ట్రంలో 6, 100 పోలీస్ కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఫలితాలను డీజీపీ కార్యాలయం లో విడుదల చేయడం జరిగిందని హోంమంత్రి అనిత తెలిపారు 168 మార్కులతో ప్రథమ స్థానంలో గండి నానాజీ, 159 మార్కులతో రెండవ స్థానంలో రమ్య మాధురి, మూడో స్థానంలో 144.5 మార్కులతో మెరుగు అచ్యుతరావు నిలిచారు. తుది ఫలితాల్లో అర్హత సాధించిన వారికి హోంమంత్రి అనిత అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఆర్.కే.మీనా పాల్గొన్నారు.



# లోక్‌సభలో పదో రోజూ ఆగని ఆందోళనలు..

**సోమవారానికి వాయిదా**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై 10 రోజులవుతున్నా లోక్‌సభ లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగాయి. బీహార్ (లో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. స్పీకర్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ప్రతిపక్ష సభ్యులు పట్టించుకోకపోవడంతో సభను ముందుగా మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత 2 గంటల వరకు వాయిదా వేశారు.మధ్యాహ్నం 2 గంటలకు లోక్‌సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కంటిన్యూ చేశారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని నినాదాలు చేశారు. దాంతో స్పీకర్ ఓంబిర్లా సభను సోమవారానికి వాయిదా వేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ పునఃప్రారంభం కానుంది.అయితే లోక్‌సభలో 10వ రోజూ కూడా ఎలాంటి చర్చ జరగకపోయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఇన్ అసెంబ్లీ కాన్‌స్టిట్యూన్సీస్ ఆఫ్ ద స్టేట్ గోవా బిల్లు ? 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు ? 2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు ? 2024 ఉన్నాయి.



# బిహార్ ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేసిన ఈసీ

న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నేపథ్యంలో కీలకమైన ముసాయిదా జాబితా ను ఎన్నికల కమిషన్ శుక్రవారంనాడు విడుదల చేసింది. 243 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90,817 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ముసాయిదా జాబితా ఇది. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో రాష్ట్రంలోని 38 జిల్లాల కలెక్టర్లు ముసాయిదా జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేశారు. ఫిర్యాదుల జాబితా అందుబాటులో లేనప్పటికీ, ఓటర్లు తమ పేర్లను ఈసీ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు.ముసాయిదా జాబితా పబ్లిష్ కావడంతో 'క్లెయిమ్స్, అబ్జెక్షన్ల' సమయం మొదలైంది. సెప్టెంబర్ 1వ తేదీ వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు చేసుకునేందుకు గడువు విధించారు. తమ పేర్లు పొరపాటున జాబితాలో చోటుచేసుకోని పక్షంలో దానిని సరిచేయాల్సిందిగా అధికారులను ఓటర్లు సంప్రదించవచ్చు. ఇది రాజకీయ పార్టీలకు, ఎన్నికల కమిషన్‌కూ కూడా కీలక దశగా చెప్పుకోవచ్చు.ఈసీ ఇటీవల ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి విషయాలను ఎప్పటికప్పుడు వెల్లడిస్తూ వచ్చింది. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని, 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు మారినట్టు తెలిపింది. మరో 7 లక్షల మంది రెండు చోట్ల ఓట్లు నమోదు చేసుకున్నట్టు కూడా అధికారుల పరిశీలనలో తేలింది. కాగా, ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారంటూ విపక్షాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.



# సంపాదకీయం

శనివారం 02-08-2025

## ఆపరేషన్ సింధూర్

### ఎవరు పాస్... ఎవరు ఫెయిల్

పహేల్గాం లో ఉగ్రవాదుల దాడి అనంతరం భారత్ సైన్యం పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల స్థావరాలపై దాడి చేసి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించాయి. ఆపరేషన్ సింధూర్ అని పేరుతో నిర్వహించిన ఈ దాడులతో పాకిస్తాన్ దాదాపు కాళ్ళ బేరానికి వచ్చింది. అయితే ఈ విషయంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి ఈ ఆపరేషన్ ఈ విధంగా నిర్వహించారు. పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద శిబిరాలను దాడి చేసే సందర్భంగా పాకిస్తాన్ ఈ విధంగా స్పందించింది, అందుకు భారత్ ఎలా వాటిని తిప్పికొట్టిందనే విషయాలపై సుదీర్ఘంగా వివరించారు. అయితే కానీ ఈ విషయంలో లోక్ సభలో లోతుగా చర్చించాలని కాంగ్రెస్ పట్టుబట్టడం చర్చకు దారితీసింది. ఈ విషయంలో కాంగ్రెస్ ఆ ఆపరేషన్ కు సంబంధించి వివరాలను అడగడం లో తప్పేమి లేదు. కానీ బహిరంగంగా ఈ విషయంపై చర్చించాలని పట్టుపట్టడం బీజేపీని ఇరుకున పెట్టాలని చేస్తున్న ప్రయత్నంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది.నరేంద్ర మోడీ సూటిగా మాట్లాడుతారు. ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే విధంగా మాట్లాడుతారు. అవసరమైతే లోతైన విషయాలను బయటకు తీసి.. గత పరిణామాలను ప్రజల ముందు ఉంచుతారు. తద్వారా ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం లేకుండా చేస్తారు. అయితే అలాంటి మోడీ ఇప్పుడు వ్యవహరిస్తున్న తీరు.. మాట్లాడిన తీరు ప్రతిపక్షాలకు ఆయాచితమైన వరం లాగా మారిందని విశ్లేషకులు అంటున్నారు.పార్లమెంట్లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరిగింది. ఈ చర్చలో పాకిస్తాన్ దేశాన్ని.. ప్రతిపక్షాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా విమర్శించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ దేశం యుద్ధంలో ఓడిపోయిందంటే కొంతమందికి బాధ కలుగుతుందని ప్రధాని ఆరోపించారు. దేశ ప్రజల ముందు ప్రతిపక్ష పార్టీ నాయకులు పాకిస్తాన్ దేశానికి వత్తాసు పలుకుతున్నారు అనే దిశగా సంకేతాలు ఇచ్చారు. కానీ నరేంద్ర మోడీ మాట్లాడిన తీరును చూస్తే వేరే విధంగా ఉంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గొప్పగా ప్రాజెక్ట్ చేసుకోలేకపోతోంది.ఆపరేషన్ సిందూర్ గురించి చర్చ జరిగినప్పుడు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వేరువేరుగా కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు. "యుద్ధాన్ని ఆపానని శ్వేత దేశం అధ్యక్షుడు చెబుతున్నారు. యుద్ధం ఎవరి ప్రమేయం వల్ల ఆపలేదని మీరు అంటున్నారు. అలాంటప్పుడు శ్వేత దేశ అధ్యక్షుడిని అబద్ధాలకోరు అని చెప్పవచ్చు కదా. ఈ పార్లమెంట్ వేదిక ముందు మీరు ఆ ప్రకటన చేస్తే దేశ ప్రజలు సంతోషిస్తారు కదా. దేశ ప్రధాని ఎటువంటి షరతులకు లొంగలేదని భావిస్తారు కదా. పైగా ఇటువంటి బలమైన నేత ప్రధానమంత్రిగా ఉండడాన్ని గొప్పగా అనుకుంటారు కదా.." అని రాహుల్, ప్రియాంక వ్యాఖ్యానించారు.వాస్తవానికి ప్రతిపక్షాలను విమర్శించడంలో.. పాకిస్తాన్ దేశాన్ని దుయ్యబట్టడంలో విజయవంతమైన ప్రధాని.. రాహుల్, ప్రియాంక అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయారు. పైగా యుద్ధాన్ని మధ్యలో ఆపిన ప్రధానిగా ఆయన అపకీర్తి మూటకట్టుకున్నారు.. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నరేంద్ర మోడీని మరింత ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు.. ఇందిరా గాంధీ ధైర్యంలో 50 శాతం వంతు ఉంటే.. యుద్ధాన్ని నరేంద్ర మోడీ మధ్యలో ఆపే వారు కాదని పేర్కొన్నారు. రాహుల్, ప్రియాంక సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేని ప్రధాని.. ఉగ్రవాదం పై పోరులో చర్యలు తీసుకోకుండా ప్రపంచంలో ఏ దేశం కూడా భారత్ ను అడ్డుకోలేదని వ్యాఖ్యానించడం విశేషం.అమెరికా ఉపాధ్యక్షుడు మే 9న తనకు ఫోన్ చేశారని.. పాకిస్తాన్ అతిపెద్ద దాడి చేస్తుందని హెచ్చరించారని.. ఒకవేళ అలాంటి దాడికి వారు దిగితే మా చర్య తీవ్రంగా ఉంటుందని చెప్పానని మోడీ వివరించారు.. రాహుల్ గాంధీ విమర్శించారని, ప్రియాంక గాంధీ ప్రశ్నించారని కాదు గాని.. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రధాని ఒక క్లారిటీ ఇస్తే దేశ ప్రజలకు కూడా మరింత స్పష్టత వచ్చేది. ఈ విషయంలో ప్రధాని ఎందుకనో అసలు విషయం దాస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు..ఈ ఆపరేషన్ లో భారత్ పై కూడా పాకిస్తాన్ ఎదురుదాడి చేసి జెట్ ఫైటర్స్ ను కూల్చివేసినట్లు ప్రచారం చేసుకోవడం సర్వసాధారణమే. అయితే ఎన్ని జెట్ ఫైటర్స్ మనం కోల్పోవాల్సి వచ్చింది, ఈ విషయంలో ట్రంప్ ఎందుకు జోక్యం కల్పించుకోవాల్సి వచ్చింది. ఆపరేషన్ ను ఆపేయాలని ట్రంప్ అన్న వెంటనే ఎందుకు ఆపాల్సివచ్చిందనే విషయాలపై వివరాలు తెలియచేయాలని కాంగ్రెస్ సభలో కోరింది.ఈ ఆపరేషన్ తో చావుదెబ్బ తిన్న పాకిస్తాన్ ఇంకా ఒకటి, రెండు రోజులు యుద్ధం ఇలాగే కొనసాగితే తాము నామరూపాలు లేకుండా పోతామని గ్రహించి అమెరికా శరణు వేడినట్లు తెలుస్తోంది. దీంతో స్పందించిన ట్రంప్ ఇక ఆపరేషన్ ఆపివేయాలని ప్రధానిని కోరడం ఆ సమయంలోనే యుద్ధ విరమణ ప్రకటించడంతో ట్రంప్ కోరిక మేరకే యుద్ధం ఆపారనే ప్రచారం జరిగింది. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని, భారత్ పై ట్రంప్ ఆధిపత్యం ఏంటనే ప్రశ్న కూడా ఉత్పన్నమయ్యింది. ట్రంప్ చేయమంటే యుద్ధం చేయడం, ఆపమంటే ఆపివేయడంలోకూడా అనుమానాలు వ్యక్తంచర్చిస్తే సరిపోతుందిదేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి విషయాలపైలోక్ సభలోబహిరంగంగా కాకుండా అంతర్గత సమావేశం నిర్వహించి, ఇన్ కెమెరా లో చర్చిస్తే తప్పేమి లేదు. యుద్ధం వల్ల శత్రు దేశాన్ని ఏవిధంగా దెబ్బకొట్టారో వివరాలతో పాటు, మనం కూడా ఎంతవరకు నష్టపోయామో కూడా ప్రధాన విపక్ష నేతలకు తెలియచెప్పాల్సిన బాధ్యత కూడా ఉంది అనే వాదన కూడా వినిపిస్తోంది

## ధర్మస్థలలో బయటపడుతున్న మృతదేహాలు

### మిస్టరీ కంటిన్యూ...

బెంగళూరు, ఆగస్టు 1, కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం 'ధర్మస్థల' మరణాల మిస్టరీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులకు కేసులో తొలి ఆధారం లభించింది. తవ్వకాల్లో భాగంగా శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలోని ఆరో పాయింట్ వద్ద మానవ అస్థిపం జర అవశేషాలను గుర్తించారు.ఇప్పటివరకు ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడంతో కేసు దర్యాప్తులో ఉత్కంఠ పెరిగినట్టయింది. అస్థిపంజరం ఆనవాళ్లు చూ స్తుంటే అది ఒక పరుషుడివి అయి ఉండవచ్చని సిట్ అధికారులు భావిస్తున్నారు. అవశే షాలను ఫోరెన్సిక్ బృందం సేకరించి ల్యా చ్‌కు పంపించింది. ల్యాబ్‌లో పరీక్షించిన తర్వాత వాటి వివరాలు బయటికి రానున్నాయి. శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాం తంలో రెండు దశాబ్దాల్లో అనేక మంది మహిళలు, యువతుల శవాలను పూడ్చి పెట్టినట్టు ఒక మాజీ పారిశ్యుధ్య కార్మికుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనం రేపింది. దీంతో ధర్మస్థల సాముహిక ఖనన కేసు దర్యాప్తును సిట్ ప్రారంభించింది. ఇప్పటికే మృతదేహాలు పూడ్చి పెట్టిన 15 అనుమానిత ప్రదేశాలను పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే.పారిశుధ్య కార్మికుడి ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు మొదలుపెట్టిన సిట్ అధికారులు అతడిని వెంట తీసు కెళ్లి నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి పరిశోధన ప్రారంభించారు. మృతదేహాలను పూడ్చిపెట్టనట్టుగా మొత్తం 13 చోట్లను అతడు గుర్తిం చగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు.కాగా బుధవారం వరకు ఐదు ప్రదే శాల్లో మానవ అవశేషాలకు సంబంధించిన ఆధారాలు లభించలేదని పోలీసు వర్గాలు ధ్రువీకరించాయి. తాజాగా ఆరో పాయింట్ వద్ద మృతదేహం అవశేషాలు బయటపడడంతో కేసులో కీలక పురోగతి లభించి నట్టయింది.దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవక్షేత్రం. గతంలో అక్కడ పనిచేసిన ఒక పారిశుధ్య కార్మికుడు 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అ దృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్టు అనుమా నాలు ఉన్నట్టు పేర్కొనడం సంచలనం కలిగించింది.మృతదేహాలను ఎవరు ఖననం చేయమన్నారు? వాటిని ఎవరి సహాయంతో తీసుకువెళ్లేవారు? తదితర ప్రశ్నలపై పారి శుద్ధ్య కార్మికుడి నుంచి సిట్ అదికారులు వివరాలు అడిగి తెలుసుకుం టున్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

## పాకిస్తాన్ కు అమెరికా స్నేహహస్తం

న్యూఢిల్లీ, ఆగస్టు 1,'మోదీ.. నా బెస్ట్ ఫ్రెండ్.. భారత్?అమెరికా మధ్య మంచి వ్యాపార సంబంధాలు ఉన్నాయి. సైనిక పరంగానూ పరస్పర సహకారం ఉంది. భారత్‌తో త్వరలో కీలక వాణిజ్య ఒప్పందం జరుగుతుంది' ఇవీ మొన్నటి వరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేశారు. కానీ ఇప్పుడు అదే ట్రంప్ నాలుక మడత పెట్టాడు. పాకిస్తాన్‌తో చేతులు కలిపి.. భారత్‌ను మరో దెబ్బ తీశాడు. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నిర్ణయం భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య విధానాలు, ఇంధన భద్రతపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పాకిస్తాన్‌లో 'విస్తారమైన చమురు నిల్వల' అభివృద్ధికి అమెరికా సహకరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందం కోసం ఒక చమురు కంపెనీని ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడమే కాక, దక్షిణాసియా ఇంధన మార్కెట్‌లో ఆ దేశాన్ని బలోపేతం చేయవచ్చు' అని వ్యాఖ్యానించాడు. ట్రంప్ వ్యాఖ్యల్లో ఆసక్తికర అంశం ఏమిటంటే, పాకిస్తాన్ భవిష్యత్తులో భారత్‌కు ఇంధనం విక్రయించే అవకాశం ఉందని సూచించడం. ఈ వ్యాఖ్య భారత్?పాకిస్తాన్ సంబంధాల సంక్లిష్టత మరింత పెంచుతుంది. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇలాంటి వాణిజ్య సహకారం ఇప్పుడు చర్చనీయాంశమైంది.ట్రంప్ ఓ పిచ్చోడు.. ఇది ఎవరూ కాదనలేని నిజం. ఎందుకంటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియదు. రెండోసారి అధ్యక్షుడు అయ్యాక ఆయన తీసుకున్న నిర్ణయాలు ఇటు అమెరికన్లతోపాటు, అమెరికాలోని విదేశీయులను టెన్షన్ పెడుతున్నాయి. ఇక సుంకాల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. తాజాగా భారత్‌పై 25 శాతం సుంకాలు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీనిని ప్రతీకార సుంకాలుగా పేర్కొన్నారు. ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తాయని ప్రకటించారు. ఈ నిర్ణయం ఫార్మాస్యూటికల్స్, ఉక్కు, అల్యూమినియం, టెక్స్‌టైల్స్ వంటి రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. మరోవైపు కేంద్రం కూడా ప్రతీకార సుంకాలను ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషిస్తోంది. ఈ తరుణంలో ట్రంప్ తీసుకున్న పాకిస్తాన్ అనుకూల నిర్ణయం.. భారత్?పాకిస్తాన్ సంబంధాలపై కొత్త ఒత్తిడిని తీసుకొస్తుంది. భారత్, పాకిస్తాన్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు, ముఖ్యంగా జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి తర్వాత 'ఆపరేషన్ సిందూర్' వంటి సైనిక చర్యలు, ద్వైపాక్షిక సంబంధాలను మరింత దిగజార్చాయి. ఈ నేపథ్యంలో, పాకిస్తాన్‌తో అమెరికా చమురు ఒప్పందం భారత్‌కు భౌగోళిక?రాజకీయ సవాల్‌గా మారే అవకాశం ఉందిభారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారు.. రెండో అతిపెద్ద ముడి చమురు దిగుమతిదారు. చమురు ధరలలో ఒక డాలర్ పెరుగుదల కూడా భారత ఆర్థిక వ్యవస్థపై వేల కోట్ల రూపాయల భారం వేస్తుంది. పాకిస్తాన్ నుంచి భారత్‌కు ఇంధన సరఫరా అనే ట్రంప్ ప్రకటన ఆచరణలో అంత ఈజీ కాదు. భారత్ ఇప్పటికే వెనిజులాలా, రష్యా వంటి దేశాల నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తోంది. అయితే, వెనిజులాతో వాణిజ్యం చేసే దేశాలపై ట్రంప్ 25% సుంకాలు విధిస్తామని హెచ్చరించడం భారత్‌కు కొత్త సవాలుగా మారింది.ట్రంప్ ప్రతీకార సుంకాలు, పాకిస్తాన్‌తో ఒప్పందం భారత్‌కు ఆర్థిక, రాజకీయ సవాళ్లను తీసుకొస్తున్నాయి. అయినా భారత ప్రభుత్వం జాతీయ ప్రయోజనాలను రక్షించుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడం, ఆసియాన్, యూరోపియన్ యూనియన్ వంటి మార్కెట్లను అన్వేషిస్తోంది.

## కమలానికి పన్నీరు బైబై...



చెన్నై, ఆగస్టు1, మిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ పన్నీర్‌సెల్వం నేతృత్వంలోని అన్నాడీఎంకే క్యాడర్ హక్కుల పునరుద్ధరణ కమిటీ గురువారం బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. పన్నీర్‌సెల్వం, ఇతర ప్యానెల్ సభ్యులతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ నేత, కమిటీ సలహాదారు పన్రుతి ఎస్ రామచంద్రన్ ఈ ప్రకటన చేశారు. "ఇకపై కమిటీ ఎన్డీఏలో భాగం కాదు" అని రామచంద్రన్ విలేకరులతో అన్నారు. ప్రజలతో మమేకం కావడానికి, కమిటీ స్థావరాన్ని బలోపేతం చేయడానికి పన్నీర్‌సెల్వం త్వరలో తమిళనాడులోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తారని ఆయన అన్నారు. రాజకీయ పరిస్థితిని బట్టి, భవిష్యత్తులో రాజకీయ పొత్తులపై తాము నిర్ణయం తీసుకుంటుందని రామచంద్రన్ అన్నారు. పన్నీర్ సెల్వం నాయకత్వంలో వాలంటీర్ల హక్కుల పునరుద్ధరణ కమిటీ ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజకీయ పరిస్థితి, భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని తాము నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌తో సంబంధాలను తెంచుకుంటున్నాం. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ నుండి వైదొలగడానికి గల కారణం దేశం మొత్తానికి తెలుస్తుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోకి తీసుకుంటే.. పన్నీర్ సెల్వం తమిళనాడు అంతటా పర్యటించి ప్రజలను, స్వచ్ఛంద సేవకులను కలుస్తారు. ప్రస్తుతం మేం ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోవడం లేదు. ఇకపై ఎప్పటికీ బిజెపి కూటమిలో భాగం కాము. భవిష్యత్తులో పరిస్థితిని బట్టి ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలో నిర్ణయిస్తాం రామచంద్రన్ స్పష్టం చేశారు.టీవలే అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం, ఓపీఎస్ బృందంతో కూడిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌తో పొత్తు పెట్టుకుంది. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉంటారని కూడా చెబుతున్నారు. ఇప్పటికే అన్నాడీఎంకే ఎవరిదిఅనే దానిపై ఎడప్పాడి పళనిస్వామి, పన్నీర్‌సెల్వం మధ్య విభేదాలు ఉన్నాయి. అందులో ప్రస్తుత అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామికి మద్దతుగా ఆదేశాలు జారీ చేసిన తర్వాత అన్నాడీఎంకేను మళ్ళీ కైవసం చేసుకునే లక్ష్యంతో ఓపీఎస్ బృందం ఎడప్పాడి పళనిస్వామికి వ్యతిరేకంగా మద్దతుదారులు, స్వచ్ఛంద సేవకులను సేకరిస్తోంది. దీని కారణంగానే నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌లో చేరిన అన్నాడీఎంకేతో కలిసి పనిచేయలేక ఓపీఎస్ బృందం అధికారికంగా పార్టీని విడిచిపెట్టింది.ఎన్డీయే నుంచి బయటికి వస్తున్నట్లు రామచంద్రన్ ప్రకటించే సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. కాగా, మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం. సీఎంతో చర్చల తర్వాత ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది.

## ఏఐతో రీ నోట్ బుక్

హైదరాబాద్, ఆగస్టు1,రీనోట్ ఏఐ నోట్ బుక్ డిజిటల్ రాతల్లో కొత్త విప్లవం తీసుకొచ్చింది. పుస్తకాలు డైరీలు పక్కన పెట్టి కొత్త టెక్నాలజీతో రాతలు మార్చేలా హైదరాబాద్‌కు చెందిన క్వాడ్రిక్ ఐటీ సంస్థ రూపొందించిన ఈ సరికొత్త రీనోట్ ఏఐ నోట్ బుక్ చూపురులను హౌరా అనిపిస్తుంది. ఈ రీనోట్ ఏఐ నోట్ బుక్ అనేది ఒక స్మార్ట్, రీయూజ్ పరికరం. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫిజికల్ రాతలను డిజిటల్ టెక్నాలజీతో కలిపి అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుంది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ంఎ-ఆధారిత రీయూజబుల్ నోట్ బుక్‌గా గుర్తించబడింది.ప్రస్తుతం ఢిల్లీ ఎక్స్ ఫోలో ఈ ఏఐనోట్ బుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 25 పేజీలు ఉండే ఈ పుస్తకాన్ని హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుమన్ బాలబొమ్మ సృష్టించారు. టెక్నాలజీని ఉపయోగించి చేతిరాతను డిజిటల్ టెక్ట్స్‌గా మార్చే వినూత్న ఆలోచన ఆచరణలో పెట్టి అందర్ని ఆశ్చర్య పరిచారుడు సుమన్. తాను రూపొందించిన పరికరం అందరికీ అందుబాటులో ఉండాలనే ఆలోచనతో దీని ధరను కూడా కేవలం రూ.999కే ఆయన అందుబాటులో ఉంచారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, ప్రొఫెషనల్స్, క్రియేటివ్ వ్యక్తులకు ఒక ఇదొక సంపూర్ణ సొల్యూషన్‌గా మారనుంది.ఈ సందర్భంగా సుమన్ బాబొమ్మ మాట్లాడుతూ.. ప్రస్తుతం టాప్ సిటీలు, ఇన్నోవేషన్‌ను ఇష్టపడే సంస్థలను టార్గెట్ చేసినా, త్వరలో చిన్న టౌన్లు, ప్రభుత్వ పాఠశాలలు, పల్లెటూళ్లకు కూడా దీన్ని తీసుకెళ్లాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం లోకల్ భాషల్లో ట్రైనింగ్ ఇస్తూ, అందరికీ ఈ టెక్నాలజీని పరిచయం చేస్తామన్నారు.రీ నోట్ కి దుబాయ్, జపాన్ వంటి దేశాల్లో జరిగిన టెక్ ఈవెంట్లలో సూపర్ రెస్పాన్స్ వచ్చిందని ఆయన తెలిపారు. జపాన్ ప్రభుత్వం సబ్సిడీ కూడా ఆఫర్ చేసినట్టు పేర్కొన్నారు. మన దేశంలో గూగుల్, కేంద్ర ఎ శాఖ కలిసి గుర్తించిన టాప్ 100 యాప్స్‌లో ఇదీ ఒకటి అని ఆయన తెలిపారు. ఇండియన్ టెక్నాలజీ ప్రపంచాన్ని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఇదే నిదర్శనమని సుమన్ చెప్పుకొచ్చారు.

## ఆ బ్యాగ్ లు నిషేధం

హైదరాబాద్, ఆగస్టు 1,హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించడానికి జీహెచ్‌ఎంసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే నగరంలో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి రానుంది. దీనిలో భాగంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను నిషేధించేందుకు రెడీ అవుతున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో ఈ కార్యక్రమం మొదలు కానుంది. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు మినహాయింపులు ఉంటాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..హైదరాబాద్ వాసులకు జీహెచ్‌ఎంసీ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఈ నిర్ణయం గనక పటిష్టంగా అమలు చేస్తే ఇక భాగ్యనగరంలో ప్లాస్టిక్ కనుమరుగయ్యే అవకాశం ఉంది అంటున్నారు. ఇందుకోసం అధికారులు హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించేందుకు రెడీ అవుతున్నారు. ఇదే జరిగితే.. త్వరలోనే రాజధాని నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం పూర్తిగా ఆగిపోనుంది. ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గాను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతుంది.దీనిలో భాగంగా భాగ్యనగరంలో త్వరలోనే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో అతి త్వరలోనే ఈ కార్యక్రమం మొదలు కానుంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి సరిగ్గా అమలు కాలేదు. ఇప్పుడు దీన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం జీహెచ్‌ఎంసీ ఏకంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికి రెడీ అవుతోంది.హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. దీని కోసం 2007 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, ఇప్పటి వరకు అవి పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదు. గతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గాను.. రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా విధించేలా జీవోలు జారీ చేశారు. కానీ ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేయలేదు. ఈసారి మాత్రం నగరంలో ప్లాస్టిక్‌ను జీహెచ్‌ఎంసీ చట్టాన్ని మార్చేందుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే.. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తారు. దీని ద్వారా హైదరాబాద్ నగరాన్ని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు లేని నగరంగా మార్చాలని జీహెచ్‌ఎంసీ అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ బ్యాన్ నిబంధనలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) వరకు అమలు చేయాలని యోచనలో ఉన్నారు.

## ఈ-కామర్స్ డెలివరీ సంస్థల స్టోర్లపై దాడులు..

### కుళ్లిపోయిన..పాడైన పదార్థాల అమ్మకం

హైదరాబాద్, ఆగస్టు1,హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు జెప్టో, స్విగ్గీ వంటి ప్రముఖ ఈ-కామర్స్ సంస్థల స్టోర్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆహార భద్రతా నిబంధనలు పాటించకపోవడం, పరిశుభ్రత లోపించడంతో పాటు నాసిరకం వస్తువులు డెలివరీ అవుతున్నాయని ఫిర్యాదులు రావడంతో ఈ తనిఖీలు చేపట్టారు. స్టోర్లలో ఈగలు, దోమలు విపరీతంగా ఉండటం, సిబ్బంది పరిశుభ్రత పాటించకపోవడాన్ని అధికారులు గుర్తించారు. సేకరించిన ఆహార నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారు. వినియోగదారులు ఆహారం కొనేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ అనేది చాలా సాధారణమైపోయింది. సమయం లేకనో, వంట చేయడానికి బద్ధకించి కొందరు, లేదా కొత్త రుచులు ఆస్వాదించడానికి ఇంకొందరు ఇలా ఆన్‌లైన్‌లో ఆహారం ఆర్డర్ చేస్తున్నారు. అయితే.. ఈ సౌలభ్యంతో పాటు ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో దీనిపై పెరుగుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు.తాజాగా.. హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లైన జెప్టో, స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, ఇన్‌స్టా మార్ట్, బిగ్ బాస్కెట్ల స్టోర్స్, డెలివరీ పాయింట్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. ఈ సంస్థల స్టోర్‌లలో ఆహార భద్రతా నిబంధనలు అస్సలు పాటించడం లేదని అధికారులు గుర్తించినట్లు సమాచారం.ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెడితే నాసిరకం వస్తువులు డెలివరీ అవుతున్నాయని జీహెచ్‌ఎంసీకి (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల ఆధారంగా.. నగరవ్యాప్తంగా 27 స్టోర్‌లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి.. 36 ఆహార నమూనాలను సేకరించారు. వీటిని తదుపరి పరీక్షల కోసం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపారు.తనిఖీలలో స్టోర్‌లలో ఈగలు, దోమలు విపరీతంగా తిరుగుతున్నట్లు అధికారులు గమనించారు. అంతేకాదు.. అక్కడ పనిచేసే సిబ్బంది ఎలాంటి ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించడం లేదని, పరిశుభ్రతకు అస్సలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అధికారులు వెల్లడించారు.


# స్పీకర్ కోర్టులోకి అనర్హత అంశం

హైదరాబాద్, ఆగస్టు1, భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్ లోకి వెళ్ళిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు గురువారం వెల్లడించిన తీర్పు పెద్ద ఆశ్చర్యం అనిపించలేదు. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విధించాలని భారత రాష్ట్ర సమితి తెగ ఉత్సాహపడుతున్నప్పటికీ.. వారి ఉత్సాహానికి తగ్గట్టుగా సుప్రీంకోర్టు వేగంగా నడుచుకోలేకపోయింది. తన పరిధిలో తీర్పు మాత్రమే ఇచ్చింది. అంతిమంగా ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని.. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. అంటే అంతిమంగా బంతిని స్పీకర్ కోర్టులో వేసింది.ఆ ఆరుగురు ఎమ్మెల్యేలపై స్పీకర్ సుప్రీంకోర్టు చెప్పినట్టుగా నిర్ణయం తీసుకుంటారా.. అది అసలు సాధ్యపడదు. గతంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు స్పీకర్ గా శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పుడు భారత రాష్ట్ర సమితి టిడిపిని, కాంగ్రెస్ పార్టీని ఉతికి ఆరేసింది. అసలు శాసనసభలో ప్రతిపక్షం అనేది లేకుండా చేసింది. నిండు శాసనసభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్.. "వాళ్లంతట వాళ్ళు మా పార్టీలోకి వస్తే మేము ఏం చేయగలం.. వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలను వారే కాపాడుకోవాలి" అని కేసీఆర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అదే గులాబీ దళపతి ఆధ్వర్యంలో పార్టీ అనర్హత వేటు విధించాలని కోరుతోంది. దీనినే దెయ్యాల వేదాలు వల్లించడం అంటారేమో. రెండు పర్యాయాలు భారత రాష్ట్ర సమితి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడమే కాదు.. అంతకుముందు కాంగ్రెస్ వల్ల బాధిత పక్షం లాగా మారిపోయింది. దుగ్యాల శ్రీనివాసరావు వంటి ఎమ్మెల్యేలు వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాటి తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు.. అప్పట్లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై భారత రాష్ట్ర సమితి ఈ స్థాయిలో గనుక ఆందోళన సాగిస్తే.. పరిస్థితి మరో విధంగా ఉండేదేమో.ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది కాబట్టి.. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పింది కాబట్టి.. భారత రాష్ట్ర సమితి కోరుకున్నట్టుగా తెలంగాణ ప్రభుత్వ స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని ఆశించడానికి లేదు. ఎందుకంటే చట్టంలో లొసుగులు చాలానే ఉన్నాయి. పైగా స్పీకర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి. అలాంటప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా..ఆ ఆరుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నికలు వస్తాయని.. అందులో గెలుస్తామని భారత రాష్ట్ర సమితి ఆశపడుతోంది గాని.. అలాంటి సన్నివేశం ఇప్పుడే కాదు ఇక ముందు కూడా జరగదు. ఎందుకంటే గత భారత రాష్ట్ర సమితి ఇతర పార్టీలో చెందిన ఎమ్మెల్యేలను ఏ విధంగా అయితే తమ పార్టీలో చేర్చుకుందో.. అదేవిధంగా తాము కూడా ఆ పార్టీ చెందిన ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఏతా వాతా భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో, తన అనుకూల మీడియాలో గొప్పగా చెప్పుకోవచ్చు.. కానీ అలాంటి అవకాశాన్ని రేవంత్ రెడ్డి ఇవ్వడు. ఇచ్చే అవకాశం కూడా లేదు. కొద్ది రోజులపాటు దీని గురించి గులాబీ నేతలు గాయిగత్తర చేస్తారు. ఇప్పుడెలాగూ స్థానిక ఎన్నికలు లేవు కాబట్టి.. భారత రాష్ట్ర సమితికి కాస్త బైపాస్.. అంతే అంతకుమించి ఏమీ లేదు..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి ఇక పార్టీలోకి అనుమతించే ప్రసక్తి లేదని చెబుతున్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలను ఇక మళ్లీ తిరిగి వచ్చినా తీసుకోకూడదని నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటీషన్ పై తీర్పు వెలువడి మూడు నెల్లలో తేల్చాలని స్పీకర్ ను ఆదేశించడంతో ఉప ఎన్నికలు వస్తాయని నమ్ముతున్నారు. ఉప ఎన్నికలు వచ్చినా, 2028లో జరిగే ఎన్నికల్లోనైనా ఈ పది మంది ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి తీసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచిన ఎమ్మెల్యేలు పది మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మొత్తం పది మంది చేరడంతో వారిపై బీఆర్ఎస్ నేతలు హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ మూడు నెల్లలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు... స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు పార్టీ మారిన వారిలో ఉన్నారు. అయితే వీరిలో ఏ ఒక్కరికి టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదే పదే చెబుతున్నారుఅయితే పది మంది ఎమ్మెల్యేల్లో కొందరు తిరిగి బీఆర్ఎస్ లోకి రావడానికి సిద్దమవుతున్నారని తెలిసింది. ఈమేరకు మధ్యవర్తుల ద్వారా సంకేతాలు పంపించారట. బీఆర్ఎస్ లోనే తమకు గెలుపు కానీ, రాజకీయ భవిష్యత్ ఉంటుందని భావించిన పార్టీ నేతలు తిరిగి కారు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అయితే కేసీఆర్ అంగీకరించినా కేటీఆర్ మాత్రం వారి తిరిగి చేరికను అంగీకరించడం లేదు. మరోవైపు మొహమాటంగా లేకుండా కేటీఆర్ మొహం మీదనే చెప్పేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీని వదిలి పెట్టి వెళ్లిపోయిన వారిని తిరిగి తీసుకునేది లేదని, ఆ నియోజకవర్గాల్లో కొత్త వారికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు

# జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య

-నేడు ఆయన జయంతి




( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి పింగళి వెంకయ్య. జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య ఆగస్ట్ 02, 1878లో కృష్ణా జిల్లా భట్ల పెనుమర్రులో ఆయన జన్మించారు. బొంబాయిలో సైనిక శిక్షణ పొంది ఆఫ్రికా వెళ్లారు. బోయరు యుద్ధంలో పాల్గొని తిరిగి వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్తాన్ పర్యటించారు. 1911-44 వరకు బందరు జాతీయ కళాశాలలో అధ్యా పకునిగా పనిచేశారు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో భూ గర్భ శాస్త్ర పరిశోధనలు చేసి డిప్లొమా పొందారు. 1924 నుండి 1944 వరకు నెల్లూరులో ఉండి మైకా గురించి పరిశోధనలు చేశారు.బొగ్గు వజ్రంగా మారే విధానాన్ని గురించి 'తల్లిరాయి' అనే పుస్తకం రాశారు. 1916లో 'భారతదేశమునకు ఒక జాతీయ పతాకం' అనే గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథంలో సుమారు 30 రకాల పతాకాలను ప్రదర్శించారు. 1921లో బెజవాడ అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు జరిగినప్పుడు గాంధీజీ ఆదేశానుసారం త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు. గాంధీ సూచన మేరకు దానిపై రాట్నం గుర్తు చేర్చారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ సూచనమేరకు రాట్నం స్తానంలో అశోకచక్రం చేర్చబడింది. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం.ఆఖరికి ధర్మచక్రంతో కూడిన త్రివర్ణ పతాకాన్ని 22 జూలై, 1948న జాతీయ పతాకంగా భారత జాతి స్వీకరించింది.ఏప్రిల్ 13, 1936 నాటి 'యంగ్ ఇండియా' పత్రికలో గాంధీజీ పింగళి వెంకయ్య ని ప్రత్యేకంగా ప్రశంసించారు.మన జాతీయ పతాకం' పేరుతో యంగ్ ఇండియా పత్రికలో గాంధీజీ రాసిన మాటలు ప్రత్యేకమైనవి. "మన జాతీయ జెండా కోసం త్యాగం చేసేందుకు మనం సిద్ధంగా ఉన్నాం. మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో పనిచేస్తున్న పింగళి వెంకయ్య ఒక పుస్తకం ప్రచురించారు. అందులో వివిధ దేశాల జెండాల నమూనాలు ఉన్నాయి. అలాగే మన జాతీయ పతాకం నమూనా ఎలా ఉండాలో కూడా ఆయన సూచించారు. జాతీయ పతాకాన్ని ఖరారు చేయడానికి కాంగ్రెస్ సభలలో ఆయన పడిన శ్రమ, తపనలకు నేను అభినందిస్తున్నాను. నేను విజయవాడ వెళ్లినప్పుడు ఆకుపచ్చ, ఎరుపు ? ఆ రెండు రంగులతో పతాకాన్ని రూపొందించవలసిందని వెంకయ్య కు సూచించాను. పతాకం మధ్యలో ధర్మచక్రం ఉండాలని కూడా సూచించాను. తరువాత మూడు గంటలలోనే వెంకయ్య పతాకం తెచ్చి ఇచ్చారు. తరువాత తెలుపు రంగు కూడా చేర్చాలని భావించాం. ఎందుకంటే ఆ రంగు మన సత్య సంధతకీ, అహింసకీ ప్రతీకగా ఉంటుంది." అని గాంధీజీ తన పత్రికలో రాశారు. 1963, జూలై 4 న వెంకయ్య దివంగతుడయ్యాడు. కన్నుమూసేముందు అతను చివరి కోరికను వెల్లడిస్తూ "నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక" అన్నాడు. నిరాడంబరమైన, నిస్వార్థమైన జీవితం గడిపిన మనిషి పింగళి వెంకయ్య.

# కేసీఆర్ డైరక్షన్ లో కవిత...?

మెదక్, ఆగస్టు 1, కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు భేటీలో ఏం జరిగింది. ఏ విషయాలపై ప్రధానంగా చర్చ జరిగింది అనే విషయంలో ఆసక్తికరమైన వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.మిగతా విషయాలపై ఏం చర్చ జరిగినా, ప్రధానంగా జాగృతి అధ్యక్షురాలు, తన చెల్లెలు కవితపై చర్యలు తీసుకోవాలని కేసీఆర్ కు కేటీఆర్ అడిగారని, ఆ విషయంపై కేసీఆర్ ససేమిరా అనడంతో తండ్రి, కొడుకు మధ్య అభిప్రాయ బేధం నెలకొందని మీడియా కథనాలు రావడంతో తెరవెనుక ఏం జరుతుందని ఆసక్తికరమైన చర్చ ఊపందుకుంది. అది ఏ పరిస్తితులకు దారి తీస్తుందో అని పార్టీలో గందరగోళం ఆవరించింది.బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ స్టాండ్, స్థానిక సంస్థల ఎన్నికలకు ఏవిధంగా సంసిద్ధం కావాలి అనే విషయాలు చర్చించినట్లు తెలుస్తోంది. అయితే బీసీలకు 42 రిజర్వేషన్ సాధించే దిశగాకవిత 72 గంటల పాటు దీక్ష చేస్తానని ప్రకటించడంపై కూడా చర్చిస్తూ, పార్టీ నిర్ణయాల కన్నా ముందే కవిత దూకుడు ప్రదర్శించడంపై కేటీఆర్ కొంత అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి కొరకరాని కొయ్యగా మారిందని, ఆమె దూకుడుకు కళ్లెం వేయకుంటే పార్టీలో గందరగోళం చోటు చేసుకుంటుందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్, కేసీఆర్ కు సూచించగా, ఆ విషయం తనకు వదిలివేయండి. మిగతా విషయాలు చూసుకోవాలని కేసీఆర్ చెప్పినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. అయితే కేసీఆర్ తన కూతురైన కవితను ఎందుకు వెనకవేసుకు వస్తున్నాడు, దీని వెనుక ఏదైనా వ్యూహరచన జరుగుతోందా అనే కోణంలో చర్చ జరుగుతోంది. కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చేనాటికి ముందునుంచే కవిత, కేసీఆర్ కు కూతురుగానే కాకుండా రాజకీయాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారు. పార్టీలో ఏ నిర్ణయమైనా, కవితకు తెలియకుండా జరగలేదని, పార్టీ టిక్కెట్లు ఇచ్చే విషయంలో కూడా కవిత చొరవ చూపడం, తన టీమ్ తో ఆశావహులపై సమాచారం తెప్పించుకొని, అభ్యర్థుల ఎంపికల్లో ప్రధాన భూమిక నిర్వహించేవారు. అలాంటి పరిస్థితి నుంచి తనను పార్టీలో ప్రాముఖ్యత తగ్గించేలా వ్యవహరించడంపై ఆమె కినుక వహించింది.కానీ కేసీఆర్ మాత్రమే తమ నాయకుడని, మిగతా వారెవరు తనకు లెక్కలోకి రారని అర్థమయ్యే రీతిలో మీడియాలో బహిరంగంగానే ఆమె మాట్లాడడం, కేసీఆర్ దేవుడని, కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయని ఆమె కామెంట్ చేయడం, ఆ విషయంలో పార్టీ ఆమెను ప్రశ్నించే ధైర్యం చేయలేకపోవడానికి కారణం కేసీఆర్ ఆమెకు అండగా ఉన్నారని చర్చ జరిగింది. గతంలో కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలనే, సూచనలు, ప్రతిపాదనలను కూడా కేసీఆర్ ఒక మాటతో చర్చకు తెరదించారు. ఈ విషయంలో కూడా కవిత సూచన మేరకే కేసీఆర్ ఆ విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. కేసీఆర్ తీసుకునే ప్రతీ నిర్ణయం వెనుక కవిత ప్రమేయం ఉన్నట్లుగా ప్రచారం జరిగింది. అయితే కవిత స్వయం ప్రకటిత నిర్ణయాలు చేస్తుందా లేక కేసీఆర్ ఆమె వెనుక ఉండి నడిపిస్తున్నారా అనే అనుమానాలు పార్టీలో వ్యక్తమౌతున్నాయి.



# శరవేగంగా సాగుతున్న ఖైరతాబాద్ గణనాథుడి పనులు

హైదరాబాద్, ఆగస్టు 1, గణేష్ ఉత్సవాలు సమీపిస్తుండటంతో భాగ్యనగరంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ఖైరతాబాద్ బడా గణేశుడు ఈసారి 'శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి'గా 69 అడుగుల ఎత్తులో దర్శనమివ్వనున్నాడు. విగ్రహ తయారీ పనులు వేగంగా జరుగుతున్నాయి. పర్యావరణ హితమైన మట్టి, సహజ రంగులతో విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. భారీ వర్షాల నుంచి రక్షణ కోసం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేశారు. ఆగస్టు 27న వినాయక చవితి జరగనుండగా, లక్షలాది మంది భక్తుల కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.గణేష్ ఉత్సవాలు



దగ్గర పడుతుండటంతో.. భాగ్యనగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోంది. ఈ ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచే ఖైరతాబాద్ బడా గణేశుడి విగ్రహ తయారీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సంవత్సరం భక్తులకు స్వామివారు ' శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి 'గా దర్శనమివ్వనున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ విగ్రహం 69 అడుగుల భారీ ఎత్తుతో రూపుదిద్దుకుంటుంది. ప్రస్తుతం మేకింగ్ పనులు జరుగుతున్నాయి. వీటి తర్వాత కలర్స్ విగ్రహానికి కలర్స్ వేయనున్నారు.ప్రతి సంవత్సరం వలే.. ఈ సారి కూడా మూడు నెలల ముందుగానే కర్రపూజతో విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిత్యం 50 మందికి పైగా శిల్పులు, కళాకారులు అహర్నిశలు శ్రమిస్తూ.. ఈ భారీ విగ్రహానికి ప్రాణం పోస్తున్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, మట్టి, సహజ రంగులు, కర్ర వంటి పర్యావరణ హితమైన పదార్థాలతో విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. ఇది నిమజ్జనం సమయంలో పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా చూస్తుంది.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. వర్షం నుంచి విగ్రహాన్ని, పనిముట్లను రక్షించడానికి ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్తో గణపతిని రూపొందించడం ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేకత. ఈ సంవత్సరం 'శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి' అనే పేరులోనే ప్రపంచ శాంతి, సామూహిక శక్తి అనే సందేశం దానిలో దాగి ఉంది.సంవత్సరాల మాదిరిగానే.. ఈ ఏడాది కూడా లక్షలాది మంది భక్తులు ఖైరతాబాద్ గణపతి దర్శనానికి తరలివచ్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని, భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని కమిటీ సభ్యులు, పోలీసులు ప్రణాళికలు రచిస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి, సురక్షితమైన దర్శనాన్ని కల్పించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు.గణేష్ చతుర్థి రోజున విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం, అనంత చతుర్దశి నాడు నిమజ్జనం కోసం భారీ క్రేన్ల సహాయం తీసుకోనున్నారు. హుస్సేన్సాగర్లో సురక్షితమైన, పర్యావరణ హితమైన నిమజ్జన ప్రక్రియను పూర్తి చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఈ సంవత్సరం వినాయక చవితి ఆగస్టు 27వ తేదీన జరుపుకోనున్నారు. ఇంకా దాదాపు నెల రోజుల సమయం ఉంది. ఆగస్టు 20వ తేదీ నాటికి దాదాపు పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి.

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నా

## స్పీకర్ నిర్ణయాన్ని గౌరవిస్తాం

హన్మకొండ,సుప్రీం కోర్టు ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ఇచ్చిన తీర్పు పై స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. మూడు నెలల లోపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంపై స్పీకర్ గారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని మేమంతా వేచి చూస్తున్నారు. ఉప ఎన్నికలు వస్తాయా...రావా అని నిర్ణయించాల్సింది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా. బిఆర్ఎస్ పార్టీనో కేటీఆర్ ఓ కాదు. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కు మంత్రి పదవులు ఇచ్చి పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లంఘించింది బిఆర్ఎస్ పార్టీనే. స్పీకర్ ఏ నిర్ణయం తీసుకున్న గౌరవిస్తామని అన్నారు

# కాళేశ్వరం రిపోర్ట్...అధికారులపై చర్యలేవి

కరీంనగర్, ఆగస్టు1, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు, అవకతవకలు అంటూ మొదటి నుంచి బలంగా విమర్శిస్తూ వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తరువాత విచారణ సంస్థల సిఫారసుల ప్రకారం చర్యలు తీసుకోవడంలో మాత్రం అంత వేగంగా అడు గులు వేయడం లేదు.2023 డిసెంబరులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణకు ఆదేశించడం.. ఆపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ను ఏర్పాటు చేయడం చాలా వేగంగా సాగింది. అయితే విజిలెన్స్ విచారణ నివేదిక వచ్చినప్పటికీ.. చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతుందనే ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు తరువాత కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్, ఎన్ఫో ర్స్మెంట్ విచారణకు ఆదేశించింది. దాదా పు ఏడాదికిపైగా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం చేసిన విచారణలో అత్యంత కీలకమైన సమాచారం, రికార్డులు, ఫైళ్లు బయట కు వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైనింగ్, నిర్మాణ ప్రారంభ పనుల నుంచి మొదలుకుని.. 2023 అక్టోబర్లో మేడిగడ్డ బ్యారేజీ ఏడో నెంబరు బ్లాక్ కుంగుబాటు వరకు అస లు ఏం జరిగింది.. ఎలాంటి లోటుపాట్లు ఉన్నాయి.. ఎవరి బాధ్యత ఎంతవరకు ఉం ది.. ఎవరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. తదితర అన్ని అంశాలతో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ విభాగం రాష్ట్ర విజిలెన్స్ కమి షన్కు నివేదికను ఇచ్చింది. దీనిని పరిశీలించిన విజిలెన్స్ కమిషన్ ఎవరెవరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సిఫా రసు చేస్తూ.. 18.3.2025న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందించింది. దాదాపు 10 పేజీల విజిలెన్స్ కమిషన్ నివేదికలో.. ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతోపాటు బాధ్యులైన వారి సబార్డినేట్స్పై కూడా చర్యలు తీసుకునేందుకు ఆలోచించాలని స్పష్టంగా సిఫారసు చేసింది. బాధ్యులైనవారిని పేర్కొంటూ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ కమిషన్ సిఫారసులను 18.3.2025న ప్రభుత్వానికి కమిషన్ లేఖ రాసింది. అంటే ఇప్పటికి దాదాపు నాలుగున్నర నెలల కాలం గడిచింది. ఇప్పటివరకు అటు ఆర్థిక శాఖ, ఇటు నీటిపా రుదల శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలుగా (విజిలెన్స్ కమిషన్ పేర్కొన్న ఏప్రిల్ 2015 నుంచి 21.10.2023 వరకు) పనిచేసిన ఐఏఎస్ అధికారులపై చర్యలు తీసుకోవడానికి మాత్రం ప్రభుత్వం జంకుతూనే ఉన్నట్టు కనపడుతోంది.విజిలెన్స్ కమిషన్ పేర్కొన్నట్టు.. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ చేసినప్పటి నుంచి మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్కు పగుళ్లు వచ్చి కుంగినప్పటి వరకు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ/స్పెషల్ చీఫ్ సెక్రటరీలుగా పలువురు పనిచేశారు. గతంలో సీఎస్గా చేసి రిటైర్డ్ అయిన ఎస్.కె. జోషి అంతకుముందు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేశారు.తరువాత వికాస్రాజ్ నీటి పారుదల శాఖ సెక్రటరీగా, ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జనవ రి, ఫిబ్రవరిలో చీఫ్ సెక్రటరీగా పనిచేసిన సోమేశ్కుమార్ నీటిపారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగాకూడా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత రజత్కుమార్ 2021 ఫిబ్రవరి నుంచి 2023 నవంబర్ వరకు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. వీరెవరికీ నోటీసులు ఇవ్వలేదు. చర్యలు తీసుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి, అక్రమాలు, అవకతవకలు జరిగాయని బలంగా చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ సంస్థల నుంచి వచ్చిన నివేదికల ప్రకారం చర్యలు తీసుకోవడానికి మాత్రం ఎందుకో తాత్సారం చేస్తున్నట్టుగా అర్థమవుతోంది. ఎంత బలంగా విమర్శలు చేశారో.. అంతే వేగంగా విచారణకు ఆదేశించిన ప్రభుత్వం.. చర్యల విషయంలో మాత్రం ఆ వేగాన్ని ప్రదర్శించడం లేదనే విమర్శలు వినపడుతున్నాయి.పైపెచ్చు.. కేవలం ఇంజినీ ర్లనే బాధ్యులుగా చేస్తున్నారని, ప్రాజెక్టులకు సారథ్యం వహించిన ఉన్నతాధికారులు, ఐఏఎస్లపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం అంతగా సుముఖంగా లేదనే సంకేతాలు స్పష్టంగా కనపడటంపై కూడా విమర్శలు వస్తున్నాయి.

# నో బిజినెస్ అంటున్న వేమిరెడ్డి



నెల్లూరు, ఆగస్టు1, ఆయన నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకూ ఆయనకు ఎలాంటి రాజకీయ వాసనలు లేవు. అందరి వారిగా ఉంటూ వచ్చిన వారు. కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా 2019లో వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విబేధించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఒకప్పుడు వైసీపీలో ఆయన ప్రత్యర్థులుగా ఉన్నవారు..ఇప్పుడు వేమిరెడ్డి టీడీపీ ఉండటంతో డైరెక్ట్ అటాక్‌కు దిగుతూ అలిగేషన్స్ చేస్తున్నారు ఎంపీ గారు నొచ్చుకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో అంగబలం, అర్ధబలం రెండూ జతకలసి టీడీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి టార్గెట్ అయ్యారు. వైసీపీలో ఒకనాటి ప్రత్యర్థులంతా ఇప్పుడు ఆయనకు ఎదురు నిలిచి సవాల్ చేస్తుండటంతో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ ఎంపీగారు..పెద్ద డెసిషనే తీసుకున్నారట.అలిగేషన్స్ ఎక్కువైపోవడంతో నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 400 కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీ పెట్టాలనుకున్న ఆలోచనను విరమించుకున్నట్లు ప్రకటించారు. 400 కోట్ల రూపాయల పెట్టుబడితో క్వార్జ్ ఫ్యాక్టరీ పెట్టి వెయ్యి మందికి ఉపాధి కల్పించాలని అనుకున్నానని, ప్రభుత్వాన్ని అనుమతులు అడిగానని చెప్పుకొచ్చారు. అక్రమ మైనింగ్ లేకుండా న్యాయబద్ధంగా క్వార్జ్ పరిశ్రమ నెలకొల్పాలని అనుకున్నట్లు చెప్తున్నారు.సొంత డబ్బుతో సేవ చేస్తుంటే తనపైనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన వాపోయారు. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదంటున్న ఆయన..ఎవరన్నా ఆసక్తి ఉన్న వాళ్ళు ఫ్యాక్టరీ పెట్టాలని వస్తే వారికి సహకరిస్తానంటున్నారు. అంతేకాదు క్వార్జ్ అంశంలోకి తనను లాగితే వాళ్ళ ఖర్మకి వదిలేస్తున్నా అని స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. మాటలు పడలేకే క్వార్జ్ బిజినెస్‌ను ఆపేస్తున్నట్లు ప్రకటించేశారు. వేమిరెడ్డి ఒక్కసారి గరం గరమై..నో బిజినెస్ అంటూ చేసిన వ్యాఖ్యలు సెన్సేషన్ అవుతున్నాయి. ఆయన స్వపక్షంలోని ఎదుటి పక్షంలోని ప్రత్యర్థులు అందరికీ ఒకే మాటతో జవాబు చెప్పారా అన్న చర్చ సాగుతోంది.ఏ పార్టీతో సంబంధం లేకుండా బిజినెస్ చేసినప్పుడు అంతా బానే ఉంటుంది. ఏదైనా ఒక పార్టీకి దగ్గరగా ఉన్నప్పుడు లేక ఏదైనా ఓ పార్టీలో ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నప్పుడే సమస్య వచ్చి పడుతుంది. వేమిరెడ్డికి ఎంత మంచి వ్యాపారవేత్త అని పేరున్నా..సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తున్నారని గుర్తింపు ఉన్నా.. రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రతిపక్షాల ఆరోపణలు కామన్. వైసీపీలోఉన్నప్పుడు టీడీపీ ఆయనను టార్గెట్ చేయొచ్చు.ఇప్పుడు ఆయన టీడీపీలో ఉన్నారు కాబట్టి వేమిరెడ్డి టార్గెట్‌గా వైసీపీ ఆరోపణలు చేస్తుంది. కానీ వేమిరెడ్డి టీడీపీ ఎంపీగా ఉంటూ..తనపై వస్తున్న ఆరోపణలు తట్టుకోకపోవడం చర్చకు దారితీస్తోంది. వ్యాపారవేత్తగా ఉన్నప్పుడు అన్ని పార్టీలతో మంచి రిలేషన్స్ ఉంటాయి. కానీ రాజకీయ రంగు అంటించుకుంటేనే విమర్శలు, ఆరోపణలు కామన్. జన్యూన్‌గా క్వార్ట్జ్ ఫ్యాక్టరీతో ప్రజలకు ఉపాధి కల్పించాలనుకున్నా..వైసీపీ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పే ప్రయత్నం చేయొచ్చు.కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆలోచనే విరమించుకోవడంతో.. ఎంపీగారు ఇంత సెన్సిటీవ్ అయితే ఎలా అని చర్చించుకుంటున్నారట పబ్లిక్. ఆరోపిస్తుంది ప్రతిపక్షమైనా నమ్మాల్సింది ప్రజలు కదా ఈ చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. ఏదైనా వేమిరెడ్డి క్వార్జ్ బిజినెస్‌కు గుడ్‌బై చెప్పడం మాత్రం అటు ప్రతిపక్షంలో..ఇటు అధికార కూటమితో పాటు ప్రజల్లోనూ చర్చకు దారితీస్తోంది.

# కమలం వైపు ..వైసీపీ నేతలు

విజయవాడ, ఆగస్టు1, రాజకీయం చేయగలం. లేకుంటే చాలా కష్టం. అయితే అధికారంలో ఉన్నప్పుడు చాలా బ్యాలెన్స్ గా వెళ్లాలి. లేకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టిన గతే పడుతుంది. అధికారం ఉన్నప్పుడు కన్ను మిన్ను కానరాకుండా.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. తీరా అధికారం కోల్పోయాక రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అవుతారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది అదే. అధినేత జగన్మోహన్ రెడ్డి మనమే అధికారంలోకి వస్తాం.. అందరి పని తేల్చుదాం అంటూ చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గ్రౌండ్ రియాలిటీ షోలో తాజా మాజీలు ఉన్నారు. తాము చేసిన తప్పులు వారికి తెలుసు. అందుకే చట్టం తమ ఇంటి వరకు వస్తుందని ఎక్కువమంది భయపడుతున్నారు. సేఫ్ జోన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు రెడ్ బుక్ వెంటాడుతోంది. ఎంతలా అంటే అదే బుక్ పై విమర్శలు చేస్తున్న వారు సైతం భయపడే అంత. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లాంటివారికే దిక్కులేదు. మన పరిస్థితి ఏంటన్న వారు ఉన్నారు. అనవసరంగా అప్పట్లో దూకుడుగా వ్యవహరించి ఇబ్బందులు తెచ్చుకున్నామన్నవారు ఉన్నారు. వాస్తవానికి లోకేష్ రెడ్డి బుక్ ను చాలా తేలిగ్గా తీసుకున్నారు. కానీ ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరికి సీన్ అర్థం అవుతోంది. అప్పట్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సమాధానం చెప్పేందుకు.. కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు లోకేష్ రెడ్ బుక్ రాస్తున్నట్లు ప్రకటించారు. అయితే అప్పట్లో లోకేష్ సైతం బాధితులే. ఒక మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగా, మాజీ మంత్రిగా పాదయాత్ర చేస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు ఆయననే ఇబ్బంది పెట్టాలంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుడే రెడ్ బుక్ రాసుకున్నారు లోకేష్. ఆ పుస్తకం పని ప్రారంభం కావడంతో తమ వరకు వస్తుందని ఎక్కువమంది నేతలు భయపడిపోతున్నారుప్రస్తుతం ఈ కేసుల నుంచి తప్పించుకోవాలంటే కూటమి పార్టీల్లో చేరడం ఉత్తమమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక నిర్ణయానికి వస్తున్నారు. ఇందులో తాజా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఉన్నారు. అవసరం వరకు జనసేనతో పాటు టిడిపి వైసిపి నేతలను ఆకర్షించింది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మిగిలిపోయిన నేతలంతా ఒకప్పటి దూకుడు నేతలే. వారికి తెలుగుదేశంతో పాటు జనసేనలో ఆప్షన్ లేదు. తమ ముందు కనిపిస్తోంది భారతీయ జనతా పార్టీ. పైగా ఏపీలో బలహీనంగా ఉంది. పార్టీలోకి వస్తామంటే వద్దనడం లేదు. అందుకే మూకుమ్మడిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బిజెపిలో చేరేందుకు రెడీ అయిపోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేసులు తప్పవని భావిస్తున్న నేతలంతా బిజెపిలోకి క్యూ కడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీలో ఉన్న తమ పాత స్నేహితుల ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోందిప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. జగన్ చుట్టూ ఉన్న నేతలతో పాటు అప్పటి అధికారులు, సలహాదారులంతా జైలుకు వెళ్లారు. మరికొందరు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఓ 16 మంది పెద్ద తలకాయలు బిజెపిలోకి( వెళ్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం వారంతా సేఫ్ జోన్ వెతుక్కుంటూ బిజెపిలోకి వెళ్తున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద ఎదురుదెబ్బ. ఆ పార్టీ శ్రేణులు సైతం ఆత్మస్థైర్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అందుకే బిజెపిలోకి వైసిపి నేతల చేరికకు చంద్రబాబు సైతం ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.

# ఆ రోడ్లకు మహర్ధశ

ఏలూరు, ఆగస్టు1,ఆంధ్రప్రదేశ్‌లో ఆకివీడు–దిగమర్రు జాతీయ రహదారి నిర్మాణ అంచనా వ్యయం రూ.2500 కోట్లకు చేరింది. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో అంచనాలు పెరిగాయి. రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. పాలకొల్లు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి ఎత్తును పెంచారు. కొత్త అంచనాలతో డీపీఆర్ సిద్ధమవుతోంది. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు. మార్చిలోపు ఆమోదం రాకుంటే ప్రతిపాదన మొదటికి వస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన నేషనల్ హైవే నిర్మాణానికి అంచనాలు పెరిగాయి. ఆకివీడు – దిగమర్రు మధ్య జాతీయ రహదారిని నిర్మించడానికి గతంలో రూ.2400 కోట్లు అనుకున్నారు.. ఇప్పుడు ఆ మొత్తాన్ని పెంచారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో పెరిగిన అంచనాలకు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. హైవే నిర్మాణంలో కొన్ని మార్పులు చేశారు.. దానిని నాలుగు లేన్లుగా విస్తరించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే అంచనాలు పెరిగాయంటున్నారు.ఆకివీడు–దిగమర్రు జాతీయ రహదారి ప్రాజెక్టుకు గతంలో రూ.2400 కోట్లతో అంచనాలు వేయగా.. తాజాగా మరో రూ.100 కోట్లు పెరిగింది. దీంతో కొత్త అంచనాలతో డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక) మళ్లీ సిద్ధం చేస్తున్నారు. ఆకివీడు, కాళ్ల, భీమవరం రూరల్ మండలాల మీదుగా ఈ హైవే కొత్త అలైన్‌మెంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ హైవేలో పాలకొల్లు వద్ద ఆర్‌వోబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ) నిర్మించాల్సి ఉంటుంది.. మొదట ఏడు మీటర్ల ఎత్తులో ఆర్‌వోబి అనుకున్నారు.. కానీ కొత్త నిబంధనల ప్రకారం 8 మీటర్లు ఉండాలని కేంద్రం చెప్పింది. అందుకే దాన్ని సరిచేసి కొత్తగా డీపీఆర్ పంపారు.అంతేకాదు ఈ హైవేకు సంబంధించి సిమెంట్, స్టీలు, మెటల్, కూలీల ఖర్చులను లెక్కిస్తున్నారు.. ధరలు పెరగడంతో వాటిని బట్టి కొత్త అంచనాలు వేస్తున్నారు. అలాగే కేంద్రం కొత్తగా కొన్ని మార్పులు చెప్పడంతో అంచనా వ్యయం పెరిగింది. ఈ క్రమంలో వ్యయం రూ.2500 కోట్లకు పెరిగింది. ఈ మేరకు మరో వారంలో కొత్త అఖఖీను కేంద్రానికి పంపనున్నారు. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు.. ఒకవేళ మార్చిలోపు టెండర్లకు ఆమోదం రాకపోతే, ఈ ప్రతిపాదన మొదటికి వస్తుంది అంటున్నారు.వాస్తవానికి ఈ హైవేను రెండు లైన్లుగా నిర్మించాలని భావించారు.. కానీ ఆ తర్వాత నాలుగు లైన్లుగా విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కొత్త అఖఖీ ఆమోదంపై కేంద్రమంత్రి వర్మ దృష్టి పెడతారని భావిస్తున్నారు. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా నివేదికలో మార్పులు చేసి పంపుతున్నారు.

# గుంతకల్లు, గుత్తి స్టేషన్లలో సిగ్నలింగ్ క్యాబిన్

అనంతపురం, ఆగస్టు1, అనంతపురం జిల్లా గుంతకల్లు, గుత్తి రైల్వే జంక్షన్‌లకు మహర్దశ పట్టనుంది. త్వరలోనే అధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు కానుంది. ఇది కనుక పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైళ్లు.. రైల్వేస్టేషన్లలో నిర్దేశిత సమయానికే బయల్దేరుతాయని అధికారులు చెప్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఎదురుచూపులు తప్పుతాయంటున్నారు. అలాగే అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ వ్యవస్థ కంప్యూటర్ల ద్వారా నడుస్తుందని.. దీంతో రైలు ప్రమాదాలు నివారించవచ్చని చెప్తున్నారు. అయితే ఇది అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.చుక్ చుక్ రైలు.. అతనెవరో సినీ రచయిత అన్నట్లుగా మధ్యతరగతి కుటుంబానికి ఓ నేల విమానం.. అలాగే ఈ రైలు జీవిత కాలం లేటు అని కూడా అతని సహచర రచయిత ఎవరో అన్నట్లు గుర్తు.. ఎవరెన్ని విధాలుగా పొగిడినా, తెగిడినా.. రైలంటే ఓ ఎమోషన్.. రైలు ప్రయాణమంటే ఓ అనుభవం.. అది మంచిగా అయినా, ఇబ్బందికరంగా అయినా.. అయితే రైలు ప్రయాణికులకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూనే ఉంటుంది. సువిశాల భారతదేశంలో కోట్లాది మంది జనం ప్రయాణించే రైలును మరింత ఉన్నతంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అనంతపురం జిల్లాలోని గుంతకల్లు , గుత్తి రైల్వే జంక్షన్లలో రైలు ప్రయాణికుల కోసం అత్యాధునిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు.రైలు ప్రయాణికులను ఎక్కువగా ఇబ్బందికి గురిచేసే అంశాలు.. రైలు టైమింగ్స్.. ఫలానా సమయానికి రైలు బయల్దేరుతుందని.. లేదా వస్తుందని అనుకుంటే.. గంట అటో ఇటో కాక తప్పదు. దీంతో రైల్వేస్టేషన్లలో రైళ్ల కోసం ప్రయాణికులకు నిరీక్షణ తప్పదు. ఈ సమస్యకు చెక్ పెట్టేలా.. రైల్వేస్టేషన్ల గుండా సకాలంలో రైళ్లు బయలుదేరేలాగుత్తి రైల్వే జంక్షన్ల వద్ద రైల్వే శాఖ అత్యాధునిక వసతులు సమకూర్చుతోంది. ఇందుకోసం రూ. 47.69 కోట్లు కేటాయించారు. ఇటీవల కాంట్రాక్టర్లకు ఈ పనులను కూడా అప్పగించే ప్రక్రియ పూర్తైంది.రూ.47 కోట్లతో చేపట్టే పనులు పూర్తి అయితే.. గుంతకల్లు, గుత్తిలలో అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి వస్తుంది. గుంతకల్లు జంక్షన్‌లో ప్రస్తుతం మూడు సిగ్నలింగ్ క్యాబిన్లు ఉన్నాయి. అయితే వీటిని తొలగించి అన్నింటినీ ఒకేచోట అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే ప్రత్యేకంగా సిగ్నలింగ్ క్యాబిన్ నిర్మించారుఅధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ అందుబాటులోకి వస్తే.. సిగ్నల్స్ కంప్యూటర్ ద్వారా పనిచేస్తాయి. దీంతో రైళ్లు డేంజర్ సిగ్నళ్లు దాటడం వంటి ఘటనలకు ఆస్కారం ఉండదు. అలాగే రైలు ప్రమాదాలను కూడా నివారించవచ్చని అధికారులు చెప్తున్నారు. అయితే ప్రస్తుతం గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో యార్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి అయితే తప్ప.. సిగ్నలింగ్ వ్యవస్థలో మార్పులు చేయలేమని అధికారులు చెప్తున్నారు. దీంతో అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది.

# శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు



తిరుమల, ఆగస్టు1, తిరుమలలో వసతి సమస్యను అధిగమించేందుకు టీటీడీ ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. భక్తులకు వసతి ఇబ్బందులు రాకుండా ఎన్నో చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకుంటుంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు చేస్తూ ఈ మేరకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారిని శ్రీవాణి టికెట్లను కొనుగోలు చేసి స్వామి వారి దర్శనం చేసుకునే భక్తులకు వసతి సమస్య రాకుండా ప్రయత్నిస్తోంది. శ్రీవాణి దర్శన సమయాల్లో మార్పు చేయాలని నిర్ణయించింది.ప్రస్తుతం ఉదయం 10 గంటలకు ఉన్న దర్శన సమయాన్ని సాయంత్రం 4.30 గంటలకు మార్పు చేసింది. ఏ రోజుకు ఆ రోజు శ్రీవాణి దర్శన టికెట్ల జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆఫ్ లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు పొందే భక్తులకు అదే రోజు దర్శనం కల్పించనుంది. తిరుమలలో దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది. తిరుమలలోని గోకులం గెస్ట్ హౌస్ లో అధికారులతో సమావేశం నిర్వహించిన టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.తిరుమలలో వసతి గృహాలపై భారం తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్న టిటిడి.. ఆగస్టు 1 నుంచి నూతన విధానం అమలు చేయనుంది. తిరుమలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవాణి టికెట్లను జారీ చేయనుంది. రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు దర్శన టికెట్లు జారీ చేయనుంది. తిరుమలలో ఆఫ్ లైన్ ద్వారా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తున్న టీటీడీ ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్ లైన్ లో శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు మాత్రం యథావిధిగానే ఉదయం 10 గంటలకే దర్శనానికి అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. నవంబర్ 1వ నుండి ఆఫ్ లైన్, ఆన్ లైన్ శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద సాయంత్రం 4.30 లకు రిపోర్టింగ్ సమయం కేటాయిస్తోంది. శ్రీవాణి టికెట్ ల ద్వారా టిటిడి కి రోజు రూ. కోటిన్నర ఆదాయం వస్తుండగా ఏటా దాదాపు రూ. 500 కోట్లు వస్తోంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పు పై తీసుకున్న నూతన విధానం ఆగస్టు ఒకటి నుంచి 15 వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని టిటిడి భావిస్తోంది.ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం వల్ల శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారుగా 3 రోజుల సమయం పడుతున్నట్లు టీటీడీ గుర్తించింది. దీంతో వసతిఇబ్బంది, సమయం వృధా కాకుండా ఉండేందుకు కొత్త ఆలోచనకు టీటీడీ శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. నూతన విధానం తో భక్తులకు త్వరగా శ్రీవారి దర్శనం చేసుకునే వెసులుబాటు కలుగుతోందని భావిస్తోంది.

# తిరుపతి ఎమ్మార్వో ఎంతకు తెగించాడంటే..

తిరుపతి, ఆగస్టు1, అతడు ఉన్నత చదువులు చదివాడు.. పోటీ పరీక్షలు రాసి ఏకంగా ఎమ్మార్వో అయ్యాడు. మండలానికి మెజిస్ట్రేట్ గా కొనసాగుతున్నాడు. అటువంటి వ్యక్తి బాధ్యతగా ఉండాలి. వివిధ సమస్యలపై తన వద్దకు వచ్చే వారికి పరిష్కారాన్ని చూపించాలి. ఒక అధికారిగా అది అతని బాధ్యత. ఆ బాధ్యతను అతడు గాలికి వదిలేసాడు. పైగా ఒక కిందిస్థాయి మహిళా ఉద్యోగిపై కన్ను వేశాడు. అంతటితో ఆగలేదు. ఏకంగా ఇంటికి వెళ్ళాడు.. చేయకూడని పని చేసేందుకు యత్నించాడు. కానీ ఇంతలోనే ఆ అమ్మాయి అమ్మ రావడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది.తిరుపతి జిల్లాలో ఓ ఎమ్మార్వో ఓ వీఆర్వోను వేధిస్తున్నాడు. లైంగికంగా ఇబ్బంది పెడుతున్నాడు. తన కోరిక తీర్చాలని.. కోరిక తీర్చితే ఏదైనా ఇస్తానని ఆమెకు ఆఫర్ కూడా ఇస్తున్నాడు. సంప్రదాయ కుటుంబంలో పుట్టిన ఆమె.. ఆ అధికారి చేష్టలను మౌనంగా భరించేది. ఎదురు తిరిగితే ఇబ్బంది పెడతాడేమోనని.. ఎక్కడికైనా బదిలీ చేస్తాడేమోనని భయపడిపోయేది. ఇదే అదునుగా ఎమ్మార్వో రెచ్చిపోయేవాడు. " నీ వయసు.. నీ అందం.. నన్ను నిలువనీయకుండా చేస్తున్నాయి. ఏదైనా చేయాలనిపిస్తున్నాయి. త్వరగా ఆ పని కానిద్దాం. మీ ఇంటికి వస్తాను. నాటు కోడి తీసుకొస్తాను. కమ్మని కూర వండు. ఆ కూరను తింటూ నీ అందాన్ని జుర్రుకుంటాను" అంటూ ఆమెకు సందేశాలు పంపినట్టు సమాచారం. ఈ సందేశాలకు ఆమె దగ్గర నుంచి రిప్లై రాకపోవడంతో.. ఏకంగా ఆమె ఇంటికి వెళ్ళిపోయాడు ఆ ఎమ్మార్వో. తన దుస్తులు తొలగించి కోరిక తీర్చాలంటూ ఆమెను ఇబ్బంది పెట్టాడు.ఇంటికి రావడం.. దుస్తులు తొలగించి తన ముందు అత్యంత దారుణంగా నిలబడటంతో.. ఆ యువతి తట్టుకోలేకపోయింది. చెప్పుతో చెంప దెబ్బలు కొట్టింది. ఆ తర్వాత ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లింది. ప్రస్తుతం ఆ ఎమ్మార్వో పోలీసులు అదుపులో ఉన్నాడు. ఈ ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.. అయితే ఆ ఎమ్మార్వో ఇప్పుడు మాత్రమే కాదని.. గతంలో అనేక సందర్భాల్లో మహిళా ఉద్యోగులను ఇలానే నరకం చూపించాడని.. ఇబ్బంది పెట్టాడని సమాచారం.

# నాఫ్తాలిన్ వ్యాన్ బోల్తా?

## అధికారుల అప్రమత్తం

అంబేద్కర్ కోనసీమ ,తాటిపాక ఒ.ఎన్.జి.సి ప్లాంట్ నుండి కలకత్తా వెళుతున్న నాఫ్తాలిన్ ట్యాంకర్ ముమ్మిడివరంలో బోల్తా పడింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని దొమ్మేటి వారిపాలెం వద్ద రోడ్డు పక్కన ఉన్న గోతిలోకి పడిపోయింది. 35 వేల లీటర్లతో ఉన్న ఈ ట్యాంకర్లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు లిక్విడ్ ఉండటంతో అధికారులు అప్రమత్తమైయారు. వంద 100 మీటర్ల పరిధిలో గ్రామస్థులను వారి ఇళ్ల నుండి ఖాళీ చేయించారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారిని అప్రమత్తం చేసారు. ముమ్మిడివరం పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# ఏపీ టెన్త్ పరీక్షా విధానంలో మార్పులు

విజయవాడ, ఆగస్టు1, సీపీబీఎస్.. ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం అమలులోకి తెచ్చింది. ఏడాదిరి రెండుసార్లు పరీక్షలు నిర్వహిస్తుంది. అందులో ఏది ఎక్కువ మార్కులు వస్తే వాటినే పరిగననలోకి తీసుకుంటారు. సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగానే రాష్ట్రాలు సిలబస్ రూపొందిస్తున్నాయి. పాఠ్యాంశాల బోధన, పరీక్షల నిర్వహణ చేస్తున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పదో తరగతి పరీక్షల విధానంలో మార్పులు చేసింది. ఈమేరకు 2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షల కోసం ప్రశ్నపత్రాల బ్లూ ప్రింట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త బ్లూ ప్రింట్ విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, విశ్లేషణాత్మక నైపుణ్యాలను పరీక్షించేలా రూపొందించబడింది. బట్టీ చదువులకు బదులు.. విద్యార్థుల అవగాహన స్థాయిని మెరుగుపరిచే ప్రశ్నలకు ప్రాధాన్యం ఇచ్చారు.కొత్త మోడల్ పేపర్లు విద్యార్థుల సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించేలా రూపొందించబడ్డాయి. ఈ ప్రశ్నలు విద్యార్థులు తమ జ్ఞానాన్ని వాస్తవ పరిస్థితులకు అన్వయించేలా, సమస్యలను విశ్లేషించి పరిష్కరించేలా ఉంటాయి. సైద్ధాంతిక పాఠాలను వాస్తవ జీవిత సందర్భాలతో అనుసంధానించే ప్రశ్నలు, ఓపెన్?ఎండెడ్ ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి. ఇది విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచన, నిర్ణయాధికారాన్ని పెంపొందిస్తుంది.విద్యాశాఖ పేర్కొన్నట్లుగా, ఈ మార్పులు విద్యార్థుల పనితీరు ఆధారిత అవగాహనను పెంచడానికి ఉద్దేశించబడ్డాయి. సంప్రదాయ పరీక్షా విధానంలో ఎక్కువగా గుర్తుంచుకోవడంపై దృష్టి ఉండగా, కొత్త విధానం విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, సమస్యా పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడింది. ఈ మార్పులు విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.ఈ కొత్త విధానం ఉపాధ్యాయులు, విద్యార్థులకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతుంది. ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను సృజనాత్మక ప్రశ్నలకు అనుగుణంగా మార్చుకోవాలి. అదే సమయంలో, విద్యార్థులు సంప్రదాయ రాత పరీక్షలకు బదులు విశ్లేషణాత్మకంగా ఆలోచించే విధానాన్ని అలవర్చుకోవాలి. ఈ మార్పులు విద్యా వ్యవస్థలో నాణ్యతను పెంచడంతోపాటు, విద్యార్థులను ఆధునిక పోటీ ప్రపంచానికి సిద్ధం చేస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.

# మద్యం కన్నా లివర్ కు ఈ ఆహారాలతోనే డేంజర్..!!



కాలేయం. మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో ఒకటి. కాలేయం మన శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఇది విషకారకాలను తొలగించేందుకు, గ్లైకోజెన్, విటమిన్లు, ఖనిజాల నిల్వలో సహాయపడుతుంది. ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది. పోషకాలను ప్రాసెస్ చేస్తుంది. కాలేయం ఆరోగ్యంగా ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండటం అవసరం. మరి, కాలేయానికి మంచి శక్తి.. ఆరోగ్యం ఉండాలంటే కొన్ని ప్రమాదకరమైన ఆహారాలకు దూరంగా ఉండాలి. ఈ మధ్య కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లతో లివర్ సమస్యలు పెరుగుతున్నాయి. ఫ్యాటీ లివర్ సర్వసాధారణంగా మారుతోంది. ఆ తరువాత సరైన జాగ్రత్తలు తీసుకోని కారణంగా ఆ సమస్యే క్యాన్సర్ గా మారుతుంది. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మరణాలకు లివర్ క్యాన్సర్ కూడా ఒక ప్రధాన కారణంగా గుర్తించారు. వేగంగా మారుతున్న జీవనశైలి, ఆహారంలో అజాగ్రత్తలు కాలేయాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ రోజుల్లో, ఫ్యాటీ లివర్, సిర్రోసిస్ వంటి అనేక కాలేయ సంబంధిత సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కాలేయ క్యాన్సర్‌కు అత్యంత సాధారణ కారణం హెపటైటిస్ బి, సి వైరస్ ఇన్ఫెక్షన్. కానీ కొన్ని జీవనశైలి కారణాల వల్ల ఈ వ్యాధి బారిన పడి కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. కొన్ని ఆహార పదార్థాలు మద్యం కంటే ఎక్కువగా కాలేయానికి నష్టం చేస్తాయని పరిశోధనలు తేల్చి చెబుతున్నాయి. ప్రాసెస్ చేసిన మాంసంలో అధిక మొత్తంలో ఇనుము, సంతృప్త కొవ్వులు ఉంటాయి. దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఇది కాలేయ క్యాన్సర్‌తో నేరుగా ముడిపడి ఉంటుంది. ఎక్కువ మొత్తంలో ఆల్కహాల్ తీసుకోవడం కూడా కాలేయంలో క్యాన్సర్ పెరుగుదలను ప్రేరేపిస్తుంది. మొదట ఫ్యాటీ లివర్ సమస్యకు కారణమై క్రమంగా క్యాన్సర్ సమస్యగా మారుతుంది. చక్కెర ఎక్కువగా తింటే డయాబెటిస్ మాత్రమే కాకుండా క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. జంక్ ఫుడ్స్ రోజూ తీసుకోవడం కాలేయానికి హానికరం. ఇది నాన్ ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక ఉప్పు కాలేయ వాపు తీవ్రతరం చేస్తుంది. ధూమపానం, రెడ్ మీట్ కూడా లివర్ క్యాన్సర్ కు కారణంగా నిలుస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.





# అటుకుల్లో ఇన్ని బెనిఫిట్స్ ఉన్నాయా?

అటుకులు అని తేలిగ్గా తీసుకుంటాం గానీ ఇందులో అనేక పోషకాలు ఉన్నాయి. అల్పాహార ంగా, సాయంత్రం వేళ.. చిరుతి ండిగా అటుకుల (పోహా)ను తింటుంటారు. తక్కువ కేలరీలు కలిగి ఉండటం దీని ప్రత్యేకత. బరువు తగ్గాలనుకునేవారికి పోహా ఒక దివ్యౌషధం. అద్భుతంగా పని చేస్తుందిది. ఇందులో ఐరన్, ఫైబర్, విటమిన్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. క్యారెట్, బఠానీలు, వేరుశెనగలు, కరివేపాకు వంటి వాటిని చేర్చుకుంటే పోహాను మరింత రుచికరంగా తయారవుతుంది. భుజియా, చట్నీతో కలిపి తింటే రుచి మరింత పెరుగుతుంది. పోహా వల్ల ఆరోగ్య ప్రయోజన ాలను కూడా ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. పోహాలో ఉండే ఫైబర్, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉ ంచుతుంది. ఇది నెమ్మదిగా, స్థిరంగా షుగర్ కంటెంట్ ను విడుదల చేస్తుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయి స్థిరంగా ఉ ంటుంది. ఆకస్మిక పెరుగుదలను నివారించినట్లవుతుంది. డయాబెటిస్ తో బాధపడే వారికి ఇదో బెస్ట్ ఆప్షన్. తక్కువ కేలరీలు:



బరువు తగ్గడానికి పోరాడుతున్న వారికి పోహా ఒక గొప్ప ఆహారం. తక్కువ కేలరీలు కలిగి ఉండటంతో పాటు, ఇందులో సుమారు 76.9% కార్బోహైడ్రేట్లు, తక్కువ కొవ్వు శాతం ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి అనువైనది. పోహాలోని ఫైబర్ కడుపును నిండుగా ఉంచుతుంది, అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. ఐరన్ పుష్కలం: పోహాను ఎండబెట్టి, రోలర్లతో చదును చేసేటప్పుడు, అది కొంత ఐరన్‌ను గ్రహిస్తుంది. ఇది శరీరంలో ఐరన్ లోపాన్ని నివారించడంలో సహాయపడుతుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు కూడా ఇది మంచి ప్రయోజనకరం. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్తాన్ తో మ్యాచ్ అందుకే ఆడుతున్నాం..! తేల్చేసిన కేంద్రం..! పోహాలోని ఫైబర్ జీర్ణక్రియకు తోడ్పడటమే కాకుండా, నిమ్మరసం కలపడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మరింత మెరుగుపడుతుంది. నిమ్మరసం రోగనిరోధక శక్తిని, చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించే విటమిన్ సి కి మంచి వనరు. పోహాలో పిండి పదార్థాలు ఉండటం వల్ల.. దీన్ని తగిన మోతాదులో తీసుకోవడం చాలా ముఖ్యం. పోహను సమతుల్య ఆహారంలో భాగంగా చేర్చుకోవాలి కానీ, దీనిపైనే పూర్తిగా ఆధారపడకూడదు. మార్కెట్లో లభించే రెడీమేడ్ పోహ మిక్స్‌లలో చక్కెర, సోడియం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి, ఇంట్లో తయారుచేసుకున్నవి లేదా జాగ్రత్తగా ఎంచుకున్న వాటిని వాడటం మంచిది. పోహ పోషక విలువలను పెంచడానికి కూరగాయలు, పప్పులు, లేదా ఉడికించిన గుడ్లు జోడించవచ్చు. గుండె ఆరోగ్యానికి మేలు చేసే బాదం, అవిసె గింజలు వంటి నట్స్, గింజలను పోహపై చల్లుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు లభిస్తాయి. రుచి కోసం, అలాగే యాంటీ ఇన్ఫ్లమేటరీ, జీవక్రియను పెంచే లక్షణాల కోసం పోహలో పసుపు, జీలకర్ర, కారం పొడి వంటివి కలపవచ్చు.

# మైక్రోవేవ్ ఓవెన్ లో వండిన, వేడిచేసిన ఆహారం తింటున్నారా? అయితే అలెర్ట్!

కిచెన్లో ఎలక్ట్రికల్ వస్తువుల వినియోగం పెరిగిన తర్వాత మైక్రో వేవ్ ఓవెన్ వినియోగం కూడా బాగా పెరిగింది. చాలామంది మైక్రో వేవ్ ఓవెన్ తో వండిన ఆహారాలను తింటే మంచిదని భావించి ఓపెన్ లోనే అన్ని వండుకొని తింటున్నారు. అయితే మైక్రోవేవ్ ఓవెన్ లో ఆహారాన్ని వండడం వేడి చేయడం వంటివి చేస్తే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఓవెన్ లో వండిన ఆహారాలలో టాక్సిన్స్ మైక్రోవేవ్ ఓవెన్ లో అన్ని రకాల ఆహారాలు వండడం మంచిది కాదు. ఓవెన్ లో వండిన ఆహారాలలో కొన్నిసార్లు టాక్సిన్స్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇవి మన శరీరానికి హాని చేస్తాయి. అంతేకాదు మైక్రోవేవ్ ఓవెన్ లో వండిన ఆహారాలు త్వరగా జీర్ణం కావు. వీటివల్ల జీర్ణసమస్యలు వస్తాయి. మైక్రోవేవ్ ఓవెన్ లో ఆహారం వండడం వల్ల వాటిలో ఉ ండే పోషకాలు కూడా తగ్గుతాయి. విటమిన్లు, మినరల్స్ లేకుండా పోతాయి. ఓవెన్ లో వండిన ఆహారాలతో జీర్ణ సమస్యలు చాలామంది మైక్రోవేవ్ ఓవెన్ ను ఆహారాలు వేడి చేసుకుని తినడానికి



ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. ఇది ఏమాత్రం మంచిది కాదు. ఇలా ఓపెన్ లో వేడిచేసిన ఆహారాలు తిన్నా ఒకటే తినకపోయినా ఒకటే.. వాటిలో ఏమాత్రం పోషకాలు ఉండవని,ఇవి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మైక్రోవేవ్ ఓవెన్ లో వండడం వల్ల లేదా వేడి చేయడం వల్ల ఆహార పదార్థాలలో కొన్నిమార్పులు జరిగి జీర్ణసమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు. ఓవెన్ లో వండిన ఆహారాలతో అనారోగ్య సమస్యలు అంతేకాదు కొన్ని రకాల ఆహార పదార్థాలలో విషపూరితమైన టాక్సిన్లు ఉత్పత్తి జరిగి అవి మనం తిన్నప్పుడు మన శరీరంలోకి వెళతాయని, ఫలితంగా అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని చెబుతున్నారు. మైక్రోవేవ్ ఓవెన్ లో ఉపయోగించే ప్లాస్టిక్ కంటైనర్ల నుండి ఈ టాక్సిన్స్ విడుదలయ్యే అవకాశం ఉంటుందని కనుక జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఖనీలివతీవట ః ఎ ఓవెన్ లో వండిన ఆహారాలతో ఈ సమస్యలు ఇక మైక్రోవేవ్ ఓవెన్ లో వండిన ఆహారం మనం బయట పొయ్యి మీద వండిన ఆహారంలా సమానంగా ఉడికే అవకాశం ఉ ండకపోవచ్చు. దీనివల్ల ఆహారం పూర్తిగా ఉడకకుంటే అది కూడా అనారోగ్యానికి కారణమవుతుంది. మైక్రోవేవ్ ఓవెన్ లో వండిన ఆహారం రేడియేషన్ తో ఉడుకుతుంది కాబట్టి అది మన శరీర కణజాలాన్ని వేడెక్కిస్తుందని, దీనివల్ల కళ్ళకు, చర్మానికి ఇబ్బంది రావచ్చని హెచ్చరిస్తున్నారు. ఓవెన్ వినియోగంలో జాగ్రత్త కొంతమంది మైక్రోవేవ్ ఓవెన్ లో వండిన ఆహారం తింటే క్యాన్సర్ వస్తుందని కూడా చెబుతారు. దీనికి సంబంధించి ఖచ్చితమైన ఆధారాలు లేవు. ఏది ఏమైనప్పటికీ కిచెన్లో వంట పనిని సులభం చేయడానికి అందుబాటులోకి వచ్చిన మైక్రోవేవ్ ఓవెన్ మరీ ఎక్కువగా ఉపయోగించకుండా ఉంటేనే మంచిది.


# ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు అంటారు.. ఎందుకో తెలుసా?




ఉల్లిపాయను భారతీయ వంటకాల్లో, ప్రపంచవ్యాప్తంగా కూడా విస్తృతంగా ఉపయోగిస్తారు. రుచిని పెంచడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఉల్లిపాయలో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఇతర సమ్మేళనాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ బి కాంప్లెక్స్ నరాల ఆరోగ్యానికి, మెటబాలిజానికి ముఖ్యమైనవి. క్యాన్సర్, గుండెజబ్బును తగ్గిస్తాయి పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో, ఫైబర్ జీర్ణక్రియకు తోడ్పడుతుంది. ఉల్లిపాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. క్వెరటిన్, ఆంథోసైనిన్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఎరుపు రంగు ఉల్లిపాయల్లో ఇవి చాలా ఎక్కువగా ఉంటాయి. శరీరంలోని కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించి, దీర్ఘకాలిక వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. వండినా ప్రయోజనాలు తగ్గవు గుండె ఆరోగ్యానికి మంచిది. క్వెర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలు రక్తపోటును తగ్గించడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తం గడ్డకట్టడాన్ని నివారించి, గుండె జబ్బులు మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉల్లిపాయల్లోని క్వెర్సెటిన్, ఆర్గానోసల్ఫర్ సమ్మేళనాలు కొన్ని రకాల క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా పెద్దప్రేగు, కడుపు, రొమ్ము మరియు ప్రోస్టేట్ క్యాన్సర్‌లపై ఇది ప్రభావం చూపవచ్చని భావిస్తున్నారు. జీర్ణక్రియకు, ప్రేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధికి, ఎముకలను ఆరోగ్యంగా ఉ ంచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడతాయి. ఉల్లిపాయను పచ్చిగా సలాడ్‌లలో, కూరలలో, సూప్‌లలో, సాండ్‌విచ్‌లలో, వివిధ రకాల వంటకాలలో ఉపయోగించవచ్చు. దీనిని వండినప్పుడు కొన్ని పోషకాలు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, చాలా ప్రయోజనాలు అలాగే ఉంటాయి.

# వర్షాకాలం వాటర్ హీటర్స్ వాడుతున్నారా? హీటర్ వాడకంలో ఈ తప్పులు చెయ్యొద్దు

వర్షాకాలం వచ్చింది. ఈ వర్షాకాలంలో ఇండియాలో చాలా ఇళ్లలో వాటర్ హీటర్లు సరిగ్గా పని చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. హీటర్ల వల్ల కాలిన గాయాలు కూడా అవుతున్నాయి. ఒక్కోసారి వాటర్ హీటర్స్ కారణంగా ప్రాణాలు కూడా కోల్పోతున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలంటే, ప్రభుత్వం కొన్ని కఠినమైన నియమాలు తీసుకురావాలి. అలాగే, ప్రజలు వాటర్ హీటర్లను ఎలా వాడాలో, వాటిని ఎలా మెయింటైన్ చేయాలో తెలుసుకోవాలి. వాటర్ హీటర్స్ తో తరచూ జరిగే ప్రమాదాలు వాటర్ హీటర్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్న తీరు చూస్తే ఆందోళన కలుగుతుంది. చాలామందికి హీటర్లు వాడుతున్నప్పటికీ దానికి సంబంధించి ఎలా వాడాలి? ఎలా వాడకూడదు? అన్న దానిపై సరిగ్గా అవగాహన లేకపోవటం ప్రమాదాలకు కారణంగా తెలుస్తుంది.. వాటర్ హీటర్స్ సరిగ్గా పని చేయకపోవడం వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నట్టు స్పష్టంగా తెలుస్తుంది. వాటర్ హీటర్స్ విషయంలో ప్రభుత్వం చెయ్యాల్సిందిదే ఈ సమస్యను పరిష్కరించడానికి కఠినమైన నియమాలు తీసుకురావాలని అందరూ కోరుతున్నారు. మార్కెట్‌లో అమ్ముడవుతున్న అన్ని వాటర్ హీటర్లను ప్రభుత్వమే తనిఖీ చేసి, వాటికి సర్టిఫికెట్లు ఇవ్వాలి. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చు, అలాగే అందరూ సురక్షితంగా ఉంటారు. వాటర్ హీటర్ లను విక్రయించేవారు దానికి సంబంధించి ఎలా వినియోగించాలి అనేది డెమో ఇచ్చి, జాగ్రత్తలు చెప్పి విక్రయించాలి. చిన్న చిన్న జాగ్రత్తలతో ప్రమాదాల నియంత్రణ వాటర్ హీటర్ లు లీక్‌లు ఉన్నాయా, వింత శబ్దాలు వస్తున్నాయా అని తరచుగా చెక్ చేసుకోవాలి. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను ముందే గుర్తించవచ్చు. వాటర్ హీటర్లను సురక్షితంగా వాడాలంటే, వాటిని తరచుగా నిపుణులతో తనిఖీ చేయించాలి. రెగ్యులర్ సర్వీసింగ్ చేయడం వల్ల హీటర్లు చెడిపోకుండా ఉంటాయి, అలాగే వాటి లైఫ్ కూడా పెరుగుతుంది. హీటర్లు వేడిగా అవ్వకపోతే, లేదంటే కాలిపోతున్నట్టు వాసన వస్తే, అవి చెడిపోతున్నాయని అర్థం. ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే వాటర్ హీటర్ల వల్ల ప్రమాదాలు సంభవించకుండా ఉండాలంటే వాటిని తడి చేతులతో వినియోగించరాదు. వాటర్ హీటర్ ఆఫ్ చేసినాకే బకెట్ ను తొలగించాలి. సాధ్యమైనంత వరకు చెప్పులు వేసుకుని వినియోగిస్తే మంచిది. స్టీల్ పాత్రలలో వాటర్ హీటర్ వినియోగించకూడదు. వైర్లు బయటకు వచ్చిన ప్లగ్గులు, లూజ్ పిన్ లు ఉన్నా వాటర్ హీటర్స్ వాడకూడదు.







# మరోమారు రష్మిక-విజయ్ కాంబో





టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఉస్తాద్, ఓజిలను పూర్తి చేసే పనిలో పవన్




టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# హిందీ చిత్రాల గురించి పెద్దగా తెలియదు: మురుగదాస్



వైవిధ్యమైన కథలను ప్రేక్షకుల ముందుకుతీసుకురావడంలో ముందుంటారు దర్శకుడు మురుగదాస్. ప్రస్తుతం శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో 'మదరాసి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. హిందీ సినిమాల విషయంలో తనకు ఏమీ తెలియదని అన్నారు. ఈ విషయంలో తాను దివ్యాంగుడనని ఒప్పుకున్నారు. మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్‌ఖాన్ హీరోగా ఇటీవల వచ్చిన 'సికందర్' ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన స్పందించారు. భాష విషయంలో తాను కొంత గందరగోళానికి గురైనట్లు- తెలిపారు. నా మాతృభాష (తమిళ్)లో ప్రాజెక్ట్‌లు చేయడం నాకు సులువు. బలంగా కూడా అనిపిస్తుంది. ఇక్కడి వారికి ఏ కథ నచ్చుతుందో నాకు తెలుసు. సోషల్ మీడియాలో డైలాగులు, వైరలయ్యే క్యాప్షన్‌లపై నాకు అవగాహన ఉంటుంది. యువతకు ఏం నచ్చుతుందో తెలుస్తుంది. ఇతర భాషల విషయంలో ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. నా స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లేలపై మాత్రమే ఆధారపడాలి. తెలుగులో కొంతవరకూ ఫర్వాలేదు. కానీ, హిందీ విషయంలో నాకు ఏమీ అర్థం కాదు. నేను స్క్రిప్ట్ ఇస్తాను. దాన్ని వాళ్లు ఇంగ్లిష్‌లోకి తర్వాత హిందీలోకి అనువదిస్తారు. నేను రాసుకున్న సన్నివేశంపై నాకు ఒక ఆలోచన ఉంటుంది. కానీ, తెరకెక్కించే సమయానికి డైలాగుల విషయంలో గందరగోళం ఏర్పడుతుంది. అందుకే హిందీ చిత్రాలకు వర్క్ చేసే సమయంలో నేను దివ్యాంగుడిని అవుతానని మురుగదాస్ వివరించారు. శివ కార్తికేయన్ - మురుగదాస్ కాంబోలో పాన్ ఇండియా స్థాయిలో 'మదరాసి' తెరకెక్కుతోంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటు-న్న ఈ మూవీని సెప్టెంబరు 5న విడుదల చేయనున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరించారు.



# రఘువంశీ స్టోరీ ఆధారంగా...

## హనీమూన్ ఇన్ షిల్లాంగ్ మూవీ

మేఘాలయలో హనీమూన్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఉదంతం ఆధారంగా బాలీవుడ్ సినిమా తీయనున్నారు. ఈ కేసులో వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని, అందుకే సినిమా తీసేందుకు తాము ఆమోదం తెలిపామని రాజా రఘువంశీ కుటుంబసభ్యులు చెప్పారు. బాలీవుడ్ దర్శకుడు ఎస్పీ నింబావత్ డైరెక్షన్‌లో 'హనీమూన్ ఇన్ షిల్లాంగ్' పేరుతో సినిమా తెరకెక్కనుంది. షూటింగ్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు- చేస్తున్నట్లు- నింబావత్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు జరగకూడదనే ఉద్దేశంతో ఈ సినిమా తీసేందుకు సిద్ధమయ్యామన్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని చెప్పారు. 80 శాతం చిత్రాన్ని ఇండోర్‌లో, 20 శాతం సీన్లు మేఘాలయలో తెరకెక్కిస్తామని తెలిపారు. అయితే నటీ-నటు-ల వివరాలను ఆయన ఇంకా వెల్లడించలేదు. ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ ఈ ఏడాది మే 11న సోనమ్ రఘువంశీని వివాహం చేసుకున్నాడు. కొత్త దంపతులు హనీమూన్ కోసం మే 20న మేఘాలయ వెళ్లారు. ఆ తర్వాత ఇద్దరూ కనిపించకుండా పోయారు. పదకొండు రోజుల తర్వాత పోలీసులు రాజా రఘువంశీ మృతదేహాన్ని లోయలో గుర్తించారు. పోలీసులు అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో రోడ్డు పక్కన డాబా వద్ద సోనమ్ రఘువంశీ ప్రత్యక్షమైంది. గుర్తుతెలియని వ్యక్తులు తనను కిడ్నాప్ చేస్తే తప్పించుకుని వచ్చానని పోలీసులకు తెలిపింది. అయితే విచారణలో సోనమ్ రఘువంశీ తన ప్రియుడితో కలిసి భర్త రాజా రఘువంశీని హత్య చేసిందని తేలింది. ఈ హనీమూన్ మర్డర్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.




# లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రలకు సమంత రెడీ



సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు-బాటు- అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి - సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు. షూటింగ్ త్వరగా ఫినిష్ చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 29,718 మందికి లబ్ధి

## అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ(విజయసారథి):కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నియోజకవర్గంలో 29,718 మంది రైతులకు రూ.20 కోట్ల 80 లక్షల 26వేలు లబ్ది చేకూరనుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన అవనిగడ్డలో తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అవనిగడ్డ మండలంలో 2,636 మంది రైతులకు రూ.1,84,52,000లు, మోపిదేవి మండలంలో 4,975 మంది రైతులకు రూ.3,48,25,000లు, కోడూరు మండలంలో 6,173 మంది రైతులకు రూ.4,32,11,000లు, నాగాయలంక మండలంలో 5,600 మంది రైతులకు రూ.3,92,00,000లు, ఘంటసాల మండలంలో 5,510మంది రైతులకు రూ.3,85,70,000లు, చల్లపల్లి మండలంలో 4,824 మంది రైతులకు రూ.3,37,68,000లు లబ్ధి కలుగనుందని వివరించారు.

# బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

## వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి

## సబంధిత అధికారల వద్ద అభ్యంతరాల పరిశీలన

న్యూఢిల్లీ,ఆగస్ట్1: బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్‌ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు- 'క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' పక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు- ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు- నమోదు చేసుకున్నట్లు- అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# గొర్రెల పథకంలో వెయ్యికోట్లకు పైగా అక్రమాలు

## దర్యాప్తులో గుర్తించిన ఇడి అధికారులు

హైదరాబాద్,ఆగస్ట్1: తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పెంపకం, అభివృద్ధి పథకం అమలులో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్‌ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు అవినీతిపై దృష్టి సారించారు. డబ్బు భారీగా చేతులు మారిన కారణంగా ఇడిరంగంలోకి దిగింది. గత ప్రభుత్వంలోని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీగా ఉన్న జి. కల్యాణ్ కుమార్, ఇతర లబ్ధిదారులు, మధ్యవర్తుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఈడీ అధికారులు ప్రకటించారు. వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు- సూచించే పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. 200కుపైగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులను సీజ్ చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగినట్లు- గుర్తించింది. మార్చి 2021తో ముగిసిన కాలానికి సంబంధించిన కాగ్ నిర్వహించిన ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు జరిగినట్లు- వెల్లడైంది.

# కేత వీరునిపాడు గుత్తవారిపాలెం ఎత్తిపోతల పథకాన్ని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య

నందిగామ(విజయ సారధి):నందిగామ నియోజకవర్గంలోని కేత వీరునిపాడు గుత్తవారిపాలెం ఎత్తిపోతల పథకాన్ని శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, డీసీ చైర్మన్లు, స్కీం



ప్రెసిడెంట్లు మరియు స్థానిక అధికారులు పాల్గొన్నారు.ఈ ఎత్తిపోతల పథకాన్ని శ్రీమతి తంగిరాల సౌమ్య స్విచ్ ఆన్ చేసి నీటిపారుదల సౌకర్యాన్ని అధికారికంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ పథకం ద్వారా స్థానిక రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి, వ్యవసాయ ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. కేత వీరుని పాడు కింద 3543 ఎకరాలు మరియు గుత్తవారిపాలెం క్రింద 1682 ఎకరాల ఆయకట్టు సాగు జరుగుతుందని "మా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని ఆమె తెలియజేశారు. ఈ ఎత్తిపోతల పథకం ప్రాంతంలోని వ్యవసాయ అభివృద్ధికి కీలకమైన అడుగు" అని శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు స్కీం ప్రెసిడెంట్లు పథకం యొక్క సాంకేతిక వివరాలను వివరించారు.ఈ ఎత్తిపోతల పథకం నందిగామ నియోజకవర్గంలో వ్యవసాయ అభివృద్ధికి మరో మైలురాయిగా నిలుస్తుందని, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, డీసీ చైర్మన్లు, స్కీం ప్రెసిడెంట్లు, రైతాంగం, రైతు నేతలు, స్థానికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్

## 907 .83 కేజీల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్

## సీజు.?3,45,700 రూపాయలు జరిమాన వసూలు

విజయవాడ(విజయసారథి): 25 జూలై 2025 తేదీ నుండి 31 జులై 2025 వరకు మూడు సర్కిల్స్ పరిధిలో 907 .83 కేజీల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ సీజు చేశారు. ?3,45,700 రూపాయలు జరిమాన వసూలు చేశారు ప్రజారోగ్యం సిబ్బంది. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కచ్చితంగా అమలు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. సురేష్ బాబు మూడు సర్కిల్ పరిధిలోను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ల రైడ్ నిర్వహించారు ప్రజారోగ్య సిబ్బంది. అందులో భాగంగా సర్కిల్ 1 లో 3 టీములు సర్కిల్ 2 లో మూడు టీములు సర్కిల్ 3 లో 4 టీములు మొత్తం పది టీములు ఏర్పాటు చేసి సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకం మరియు అమ్మకం పై గవర్నమెంట్



వారి ఉత్తర్వులు ప్రకారం ప్లాస్టిక్ అంతం చేయడానికి ప్రతిరోజూ వారికి కేటాయించిన ఏరియాలలో తిరుగుతూ ప్లాస్టిక్ వాడకం, అమ్మకం మరియు హోల్సేల్ షాపులు వారు పైన తనిఖీ చేసి, వారి దగ్గర ఉన్న సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను సీజ్ చేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా విజయవాడ నగరపాలక సంస్థ ఉండాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించగా, ఆ ఆదేశాలను విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కచ్చితంగా నిషేధించాలని సిబ్బందికి విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన మరియు జోనల్ కార్యాలయాల్లో అవగాహన కల్పించారు. గవర్నమెంట్ ఉత్తర్వులు ప్రకారము బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే వాడాలని, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడటం వల్ల అనేక రకమైన అనారోగ్య సమస్యలు కలుగుతుందని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లలో వేడివేడి పదార్థాలు లైన కాఫీ, టీ మరియు కర్రీ పాయింట్లు అన్ని చోట్ల ఇవి వినియోగిస్తున్నారు. వీటివలన మైక్రో ప్లాస్టిక్ మన శరీరంలోకి వెళ్లి అనేక రకములైన వ్యాధులకు గురి అవుతున్నారని, సింగిల్ యుజ్డ్ ప్లాస్టిక్ భూమిలో కరిగిపోవటానికి చాలా సంవత్సరాలు పడుతుందని, భూ జల కాలుష్యం జరుగుతుందని, పశుపక్షాదులు వాటిని తినటం వలన మరియు నదులలో కలపటం వలన జలచరాలకు కూడా ఇబ్బంది కలుగుతుందని ప్రజలు గమనించి సహకరించాలని వ్యాపారస్తులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం లేదా అమ్మకం పై మొదటిసారి హోల్సేల్ షాప్ వారి దగ్గర చట్ట ప్రకారము జరిమాన విధించి, రెండోసారి దానికి రెట్టింపు విధించి, మూడోసారి వారి షాపు లైసెన్సును రద్దు చేస్తారని తెలిపారు.

# ఔషధ మొక్కల పెంపకం.. మరియు సవాళ్లు పై జాతీయ స్థాయిలో సమావేశం

పీలేరు(విజయసారథి):శ్రీ రాధాకృష్ణ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం వారి ఆధ్వర్యంలో ఎస్ వి యూనివర్సిటీ మెయిన్ బిల్డింగ్ నందు... వైస్ ఛాన్సలర్ సిహెచ్ అప్పారావు గారి అధ్యక్షతన.. విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఇందులో ప్రత్యేక అతిధులుగా భూపతి నాయుడు రిజిస్ట్రార్, శ్రీ సెల్వం ఐఎఫ్ఎస్., శ్రీ చంద్రశేఖర్ ఎస్ఎఫ్ఎస్, సీఈఓ మెడిసిన్ ప్లాంట్స్ బోర్డ్ ఆంధ్ర ప్రదేశ్, స్టేట్ మెడికల్ ప్లాంట్స్,మరియు డాక్టర్ రేణు దీక్షిత్ ఆయుర్వేదిక్ కాలేజ్ ప్రిన్సిపాల్. తిరుపతి. గార్లు పాల్గొన్నారు. వైస్ ఛాన్సలర్ సిహెచ్ అప్పారావు గారు మాట్లాడుతూ నేటి దైనందిన జీవితంలో ఆయుర్వేదిక్ ఔషధాలు మన జీవనంలో జీవితంలో ఒక భాగం కావాలని మన ప్రాచీన కాలంలో ఉపయోగించినటువంటి యునాని, ఆయుర్వేదిక్, సిద్ధ, మొదలగు పద్ధతులను అవలంబించాలని అందుకొరకు విస్తారంగా విస్తృతంగా ఆయుర్వేద ఔషధ మొక్కలను పెంచాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ భూపతి నాయుడు గారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆయుర్వేద మందులు వాడుతున్నానని ఎటువంటి ఇంగ్లీష్ మందులు అల్లోపతి మందులు వాడటం లేదని అందుకే ఇంత ఆరోగ్యంగా ఉ




న్నానని అన్నారు. యువత విద్యార్థి లోకం ప్రస్తుతం ఔషధ మొక్కల పెంపకం మరియు వాటిపై విశ్లేషణ తోపాటు పరిశోధనలపై మంచి భవిష్యత్తు ఉందని అలాగే ఎస్ వి యూనివర్సిటీ ప్రాంగణంలో ఔషధ మొక్కలు పెంపకం కోసం కావలసిన స్థలాన్ని కేటాయిస్తామని తెలియజేయడం జరిగింది. సీఈవో మెడిసిన్ ప్లాంట్స్ ఆంధ్ర ప్రదేశ్.. శ్రీ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ... ఔషధ మొక్కల పెంపకం అవసరమని ప్రస్తుతం మన సమాజాన్ని పట్టిపీడిస్తున్న దీర్ఘ కాలిక వ్యాధుల్లో డయాబెటిస్ ఒకటని ఈ డయాబెటిస్ వ్యాధిని మేము 30 మందిపై ఆయుర్వేద మందులతో ప్రయోగించి సాదారణమైన ఆరోగ్య స్థాయికి తీసుకొచ్చామని ఈ సందర్భంగా తెలియజేశారు. వాటిని డిపార్ట్మెంట్ అఫ్ బోటనీ డాక్టర్ విజయ మరియు డాక్టర్ కామాక్షమ్మ గార్లు.... వ్యాఖ్యతలు గా కార్యక్రమాన్ని మొత్తాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై పనిచేస్తున్న డాక్టర్ టి గంగాధరం రైతులు విద్యార్థిని విద్యార్థులు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు గ్రేట్ విజన్ సొసైటీ - పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ, మరియుసి యస్ డి. సంస్థ తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట ఇరకం గ్రామనీ నందు సూళ్లూరుపేట ఎంఎల్ఏ నెలవెల విజయశ్రీ తో కలిసి అక్కడి ప్రజలతో గ్రామ సభ నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

సూళ్ళూరు పేట(విజయసారథి):సూళ్లూరుపేట ఇరకం గ్రామనీ నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సూళ్లూరుపేట ఎంఎల్ఏ నెలవెల విజయశ్రీ తో కలిసి అక్కడి ప్రజలతో గ్రామ సభ నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం తడ మండలం పులికాట్ సరస్సులో ఉన్నటువంటి ఇరకం దీవి కి ఎంతో ప్రత్యేకత ఉందని, టూరిజం కి ఎక్కువ అవకాశం ఉన్నటువంటి దీవి అని అన్నారు. స్వాతంత్రం వచ్చిన సుమారు 70,80 సంవత్సరాల నుండి కూడా ఇక్కడ చాలా కుటుంబాలు ముఖ్యంగా మత్స్యకారులు, ఎస్సీలు, ఎస్టీలు, మొదలియార్లు వేట, సాగు వంటి వాటిలో జీవనాధారం చేసుకుంటూ జీవిస్తున్నారని అన్నారు. కాలక్రమేన వారి పిల్లలకి ఇక్కడ స్కూల్స్, వారికి హాస్పిటల్ లాంటి అత్యవసర అనుకూల పరిస్థితులు లేకుండా ఉన్నాయని వాళ్ల అభిరుచికి అనుగుణంగా తడ మండలంలో నివసించడానికి వారు సుముకత వ్యక్తం చేసారని, వాళ్ల అభిప్రాయానికి అనుగుణంగానే ప్రభుత్వం ఈరోజు వారందరికీ కూడా తడ మండలంలో ఒక్కొక్కరికి 2.50 సెంటుల చొప్పున భూమిని చూడడం జరిగిందని తెలిపారు. వీరందరికీ పట్టాలు కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆగస్టు 15 నాటికి అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా ఈరోజు గ్రామ సభలో మిగిలిన ఎస్సీ ఎస్టీ కుటుంబాలు కూడా వారికి అక్కడే ఇళ్ల స్థలాలు ఇస్తే బాగుంటుందని అడుగగా వారందరికీ కూడా తడలోనే ఇల్లు ఇస్తామని అన్నారు. అదేవిధంగా ప్రతినెలా ఒకటో తారీఖున ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతినెల 1వ తారీఖున ఇస్తున్నారని ఈరోజు కూడా ఆ పెన్షన్ని మనం అత్యంత దూరమైనటువంటి ప్రాంతంలో సూళ్ళూరు పేట శాసనసభ్యురాలు తో కలిసి ఒక గంట సేపు బోటు ద్వారా ప్రయాణం చేసి ఇక్కడ ఎన్టీఆర్ భరోసా భద్రతా పెన్షన్లను అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈరోజు మనం ఏదైతే కొత్తగా ఇవ్వాల్సిన వితంతు పింఛన్లు ఉన్నాయో అవి కూడా ఈ రోజున రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అందజేయడం జరిగిందని తెలిపారు. ఇరకం దీవిలో ఉన్న వితంతువులకు కూడా ఈరోజు కొత్తగా పెన్షన్లను అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఆగస్టు 2న అనగా రేపు అన్నదాత సుఖీభవ కార్యక్రమం జిల్లాలో జరుపుకోనున్నామని అన్నారు. అన్ని నియోజకవర్గాల పరిధిలో అన్ని రైతు సేవా కేంద్రాలలో రేపు మొదటి విడత అన్నదాత సుఖీభవ డబ్బు అందరి ఖాతాల్లో జమ కాబోతున్నదని తెలిపారు. మొత్తం ఏడాదికి మూడు విడతలలో 20,000గా అందివ్వనున్నారని, అందులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి మొదటి విడతగా రేపు రూ.7 వేలు వారి ఖాతాలకు జమ కానున్నదని తెలిపారు. అలాగే గ్రామ సభలో ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినదని రెండు నెలలు లోపు ఇక్కడి ప్రజలకు రోడ్లు, నీటి సదుపాయం, కరెంటు వంటి మౌలిక వసతులు సమకూర్చి వారందరికీ కాలనీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అక్కడ ఉన్న ప్రజలకు ఇతర జీవనాధారాలను చూపించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇరకం దీవి నందు ఏపీ టీడీసి ద్వారా 18 ఎకరాలు గుర్తించి 18 రూములు, ప్లే ఏరియా అంతా సిద్ధం చేస్తున్నామని నేడు గౌరవ ఎమ్మెల్యే గారు,నేను ఇప్పుడే పరిశీలించి రావడం జరిగిందని ప్రస్తుతం 3 రూములు ఏర్పాటు అయ్యాయని మిగిలిన 15 రూములు కూడా వచ్చే ఫ్లెమింగో ఫెస్టివల్ నాటికి ఏర్పాటయ్యాలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా బోటింగ్ ప్లాట్ఫారం రెండు వారాల్లో సాంక్షన్ చేసి ఇరకం దేవుని సందర్శించడానికి సులభతరం చేసే విధంగా స్పీడ్ బోట్లను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. దీని ద్వారా 15 నిమిషాలలో ఈ దీవిని చేరుకోవచ్చునని అన్నారు. ఇరకం దీవిలో సుమారుగా 95 ఎకరాల ల్యాండ్ టూరిజం వారికి ఇవ్వడం జరిగిందని దాన్ని కూడా అభివృద్ధి చేసి కోనసీమ జిల్లాల్లో ఉన్నటువంటి రిసార్ట్స్ లాగా ఇక్కడ కూడా యాత్రికులను ఆకట్టుకునేలా రిసార్ట్స్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. మహేంద్ర క్లబ్ రిసార్ట్స్ వారు కూడా ఇక్కడ ల్యాండ్స్ గుర్తించడం జరిగిందని వారితో పాటు చాలా మంది ఇక్కడ ల్యాండ్ తీసుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. దీన్ని మంచి టూరిజం పొటెన్షియల్ ఉన్న ప్రాంతంగా తీర్చిదిద్దేలా అన్ని చర్యలు తిసుకున్తున్నామని ఇక్కడున్న మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తూ ఇతర రకాల జీవనాధారం చూపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈరోజు 1వ తారీకు కావడంతో ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ సమక్షంలో ఇరకం దేవికి విచ్చేసి ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తున్నామని, ఇరకం దేవి ప్రజలు స్కూలుకి వెళ్లాలన్న హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న బోటులో ప్రయాణించి చాలా దూరం వెళ్లాల్సి ఉంటుందని, ఇక్కడ మరిన్ని మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి వారికి పూడి కుప్పంలో గతంలో 2.5 సెంటు స్థలాన్ని కేటాయించగా వైసీపీ ప్రభుత్వం అడ్డు తగిలి కోర్టులో వేయడం జరిగిందని ఇవాళ కోర్టులో క్లియరెన్స్ రావడంతో వారికి పూడి కుప్పంలో 172 మందికి 2.5 సెంటు స్థలాన్ని కేటాయించామని తెలిపారు. ఇంటి స్థలాలు రావడంలో కృషిచేసిన జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ అనగాని సత్య ప్రసాద్ గారికి, కలెక్టర్ గారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. ఇవాళ కలెక్టర్ గారు ఇక్కడికి రావడంతో అక్కడ ఉన్నవారికి ఇళ్ల స్థలాన్ని మాత్రమే కాకుండా ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని హౌసింగ్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇక్కడున్న ప్రజలకు మౌలిక వసతులు అయినటువంటి రోడ్లు,నీరు,కరెంటును అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారని అన్నారు. ఇరకం ప్రజలకు మంచి రోజులు వచ్చాయని ఇక్కడి నుంచి పూడికుప్పానికి వెళ్లవలసిన వారందరూ కూడా వారి జీవనాధారం సాగించడానికి వారికి అక్కడ కూడా మార్గాలు చూపుతామని అందుకు తగిన ప్రణాళికలు కూడా తయారు చేసుకున్నామని అన్నారు. త్వరలోనే వారందరికీ కూడా ఇళ్ల పట్టాలను అందించడం జరుగుతుందని. చాలామందికి పెన్షన్లు అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఎన్నో రకాలుగా మన నియోజకవర్గానికి కలెక్టర్ గారు స్పందిస్తూ మేలు చేసేలా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన బైరెడ్డి



కర్నూలు(విజయసారథి):గత వైసీపీ పాలనలో చేసిన ఆర్థిక దోపిడీ వల్ల రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా పేద రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ను వెంటనే విడుదల చేసి ఆదుకుంటున్నారని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి శుక్రవారం బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దైర్యం ఇస్తుందన్నారు. నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల కు చెందిన దూదేకుల ఉసేనమ్మకు రూ.1,42,136 లక్షలు, కృష్ణగిరి మండలం చిట్యాల గ్రామానికి చెందిన లక్కసాగరం జయలక్ష్మికి రూ 20,000 వేలు, అవుకు మండలం చాగలమర్రికి చెందినజెట్టి యశ్వంత్ రెడ్డికి రూ. 52,065వేలు, నందికొట్కూరు మండలం 10.బొల్లవరం గ్రామానికి చెందిన వి. లక్ష్మీదేవమ్మ రూ.65,000 వేలు, ఉయ్యాలవాడ గ్రామానికి చెందినజ రామసుబ్బారెడ్డికి రూ. 64,167వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు.

## తాడిగడప మున్సిపాలిటీ కార్యాలయంలో రావాల్సిన ఖజానాకు గండి కొడుతున్న ప్రముఖ బిల్డర్



కృష్ణా(విజయసారథి):తాడిగడప మున్సిపాలిటీ పరిధి మురళి నగర్ లో బిల్డింగ్ కు అనుమతులు లేకపోయినా,కనీసం కన్నెత్తి చూడని మున్సిపల్ కమిషనర్.ఆదాయమార్గంకు పంగా నామాలు పెడుతున్న ప్రముఖ బిల్డర్.పెనమలూరు నియోజకవర్గంలో అక్రమ ఆదాయమార్గంకు నయా బీజాలు పడుతున్నాయా ..? టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండ చూసుకొని రెచ్చిపోతున్న బిల్డర్ ! కాసుల ముసుగులో ఉంటూ..అధికారి తన బాధ్యతను మర్చిపోతున్నారా ? ఏ ఒక్క అధికారి సైతం నోరువెుదావని వైనం..ఆదాయమార్గంకు పంగా నామాలు పెడుతున్న ప్రముఖ బిల్డర్.

## జగన్ అండ్ కో విచ్చలవిడిగా దోపిడీ, లూటీ చేశారు.. ఏపీ మంత్రుల ఫైర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. కూటమి నేతలు ఎవరూ, కక్షగట్టి ఎవరినీ అరెస్టులు చేయించడం లేదని, దీనికి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డే ఉదాహరణ అని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్ధరాత్రి వెళ్లి ఎవ్వరినీ అరెస్ట్ చేయలేదని స్పష్టం చేశారు. సిట్ ఏడాది పాటు ఇన్వెస్టిగేషన్ చేసి, పూర్తి ఆధారాలతోనే అరెస్టులు చేస్తుందని చెప్పుకొచ్చారు. మిథున్ రెడ్డి అరెస్ట్ అనగానే వెంటనే వచ్చి లొంగిపోలేదని గుర్తుచేశారు. ఇవాళ(శుక్రవారం) అమరావతిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు.ఆధారాలు పక్కాగా ఉండటంతో కోర్టులను ఆశ్రయించినా, న్యాయ స్థానాలు కూడా బెయిల్ తిరస్కరించిన తర్వాతే మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారని మంత్రి నిమ్మల రామానాయుడు క్లారిటీ ఇచ్చారు. ప్రైవేట్ చేతుల్లో ఉన్న లిక్కర్ వ్యాపారాన్ని జగన్ తన చేతుల్లోకి తీసుకున్నారని మండిపడ్డారు. మద్యం తయారీ దగ్గర నుంచి అమ్మకం దాకా అంతా జగనే పర్యవేక్షించారని ఆరోపించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరం

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి

కర్నూలు(విజయసారథి):విద్య వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో నూటికి 95 శాతం నిరుపేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నారని, ఆలాంటి నిరుపేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వి.చెంచు రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన భోజనశాలను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా బడి పిల్లలకు బైరెడ్డి స్వయనా భోజనం వడ్డించి మాట్లాడతూ దాతల సహకారంతో తల్లితండ్రుల జ్ఞాపకార్థం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం భోజనశాల ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు. మన రాష్ట్రంలో పేద విద్యార్థుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ప్రత్యేక శ్రద్ధ వల్ల డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నారని, విద్యార్థుల కోసం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో ఇలాంటి భోజనశాల ఏర్పాటు చేస్తే పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు భోజనం చేసి ఆరోగ్యవంతంగా ఉంటూ మంచి చదువులు చదువుకునేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు ప్రభాకర్ రెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ ఎంతో ఆసరా

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి

కర్నూలు(విజయసారథి):దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎక్కువ పెంచి అర్హులైన వృద్ధులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులకు, డప్పు కళాకారులకు, దివ్యాంగులకు, ధీర్ఘకాలిక రోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల ఒకటవ తేదీననే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ఆసరా నిలుస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని 24 వ వార్డు బైరెడ్డి నగర్ లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఐదేళ్ల వైసీపీ జగన్ ప్రభుత్వం అర్హులైన పెన్షన్ దారులకు దశల వారిగా వెయ్యి రూపాయలు పెంచితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కు ఏకంగా రూ. 3 వేలు పెంచి నెలకు రూ. 6 వేల పెన్షన్ ఇస్తున్నారని, ధీర్ఘ కాళిక రోగులు, 100 శాతం వికలత్వం ఉన్న దివ్యాంగులకు రూ. 10 వేలు, 15 వేల రూపాయల పెన్షన్ అందిస్తూ ఆ భాదిత కుటుంబాలకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని బైరెడ్డి రాజశేఖరరెడ్డి వివరించారు. అర్హులైన ఒంటరి, వితంతు మహిళలకు, వృద్ధులకు నెలకు రూ. 4 వేల పెన్షన్ ప్రతి నెల ఒకటవ తేదీననే ఇస్తూ మేమున్నాం అన్న భరోసా ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని, మా మంచి ప్రభుత్వంకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పెన్షన్ దారులు, వారి కుటుంబ సభ్యులు అండగా ఉండాలనీ బైరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేట్ కమిటీ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ వినియోగందారుల సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, కౌన్సిలర్ చాంద్ బాషా, నెహ్రు నగర్ శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా చేపట్టాలి

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం(విజయసారథి):రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణంలో నిత్యవసర సరకుల పంపిణీని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని, కార్డుదారులకు నాణ్యమైన బియ్యం అందించాలన్నారు. రేషన్ షాపుల ముందు పట్టికలో ధరల వివరాలను రాయాలని, స్టాక్ ను ప్రదర్శించాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని కార్డుదారులకు సూచించారు. బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తున్నారా అంటూ ఆరా తీశారు. మీ కుటుంబంలో ఎంతమంది ఉన్నారు ఎన్ని కేజీల బియ్యం వస్తుంది, తదితర వివరాలను కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్డుదారులు మాట్లాడుతూ తమకు రేషన్ షాపుల ద్వారా పప్పును అందజేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చిన తర్వాత పంపిణీ చేస్తామని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికుమార్, విఆర్ఓ రామాంజనేయులు, డీలర్, కార్డుదారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతకు శ్రావణ శుక్రవారం పూజలు

మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం గ్రామదేవత శ్రీ మంచాలమ్మ దేవికి అర్చకులు శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి పసుపు కుంకుమ మరియు సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. వివిధ రకాల పూలు, తమలపాకులు, పట్టు చీరలతో అలంకరించారు. శ్రీ మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు



# పెన్షన్ విధానంలో దేశానికే ఆదర్శం ఆంధ్రప్రదేశ్

శ్రీకాకుళం(విజయసారథి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమ పెన్షన్ విధానం అమలు చేస్తున్నదని ఎస్.ఎం.ఈ, ఎన్నారై, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రునివలస గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్‌లతో కలిసి పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి కుటుంబం సుఖంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నెల నెలా పింఛన్లు అందిస్తూ ఎన్డీఏ ప్రభుత్వం గొప్ప సేవలందిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారమే ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో నెలకు సుమారు రూ.2,700 కోట్లు, సంవత్సరానికి రూ.33,000 కోట్లు ఖర్చు చేస్తోందని వివరించారు.దివ్యాంగుల ఆత్మగౌరవం కోసం రూ.6,000 పెన్షన్ ఇస్తున్నామన్నారు. ప్రజల బాధలు తెలుసుకునేందుకు ప్రతి నెలా మొదటి తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనాలన్నది సీఎం చంద్రబాబు సూచనగా తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్క్ ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని పరిశ్రమలలో ముందు వరుసలోకి తీసుకెళ్లాలన్నదే ముఖ్యమంత్రికి లక్ష్యమని అన్నారు.సూపర్ సిక్స్ హామీలన్నీ నేరవేర్చాం: ఆగస్టు 3న 'అన్నదాత సుఖీభవ', 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం :రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలన్నింటిని నేరవేర్చినట్టు మంత్రి స్పష్టం చేశారు. శనివారం నుంచి 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్టు వెల్లడించారు. అలాగే ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానున్నదన్నారు. ఇప్పటికే పెన్షన్లు పెంచడం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యాయని చెప్పారు. "ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా, సమయానికి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి నిరూపించుకున్నాం" అని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ అప్పలనాయుడు వినిపించిన సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,09,000 వితంతు పింఛన్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. పాత్రునివలస గ్రామంలో తొమ్మిది మందికి కొత్తగా వితంతు పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే పింఛన్ పొందుతున్న భర్త మరణించినట్లైతే, తదుపరి నెల నుంచే భార్యకు వితంతు పెన్షన్ మంజూరు చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, గ్రామస్తుల అభ్యర్థన మేరకు చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మంచినీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ పర్యావరణ పరిశుభ్రతకూ ప్రజల సహకారం అవసరమన్నారు.ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయడంతో ఉపాధి హామీ పనులు తాత్కాలికంగా నిలిచినప్పటికీ, రూ.40 లక్షల చొప్పున రెండు రోడ్లకు రూ.80 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. కాలువ పనులు త్వరలోనే పూర్తవుతాయని పేర్కొన్నారు. అర్హులై పెన్షన్ పొందని వారు ఎవరైనా ఉన్నా వారికి త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పాత్రునివలసలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గొండు శంకర్



# నగర ప్రజలు తాగే నీరు కలుషితం కాకుండా చూడాలి

కర్నూలు(విజయసారథి):కర్నూలు 10 లక్షల మంది ప్రజలు త్రాగే నీరు కలుషితం కాకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ చుట్టూ ఐరన్ జాలి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోడుమూరు ఇన్చార్జి అనంతరత్నం మాదిగ డిమాండ్ శుక్రవారం మునగలపాడు గ్రామ సమీపాన ఉన్నటువంటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ సముదాయాన్ని పరిశీలించిన కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనంతరత్నమ్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ 40 వ వార్డు అధ్యక్షులు మాసూం పిర్ ఖాద్రి ఐ ఎన్ టి సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎం ఖాద్రి కాంగ్రెస్ నాయకులు ఏం సుంకన్న గోవిందు సయ్యద్ ఓసి రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గం కర్నూలు నగరపాలక సంస్థలోని ప్రజలు పాణ్యం నియోజకవర్గం కర్నూల్ నగరపాలక సంస్థలోని ప్రజలు కర్నూలు నగర ప్రజలు దాదాపుగా 10 లక్షల మంది ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ద్వారా వచ్చే నీటిని తాగుతున్నారు ఈ సమ్మర్ స్టోరేజ్ నందు గల త్రాగునీరు కలుషితం కాకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ చుట్టూ ఐరన్ జాలి ఫెన్సింగ్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కూటమి ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను అడుగుతున్నాము ఎందుకంటే ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నందు గతంలో మహిళలు గొర్రెలు బర్రెలు పండి చనిపోవడం జరిగింది ప్రజలు కలుషితమైన ఆ నీటిని త్రాగడం జరిగింది ఇలాంటివి పునరావృతం కాకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ చుట్టు ఐరన్ జాలి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పది లక్షల మంది ప్రజలకు స్వచ్ఛమైన నీటిని



అందించాలని కూటమి ప్రభుత్వాన్ని ప్రభుత్వాధికారులను అడుగుతున్నామని అనంతరత్నమ్ మాదిగ మాట్లాడారు

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com